కరీంనగర్ వార్త

సోమవారం 6, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు

# రోడ్డు ప్రమాదంలో వార్త విలేకరి మృతి

- అదుపుతప్పి ఎస్సారెస్పీ కెనాల్లో బోల్తాపడిన కారు
- నలుగురుకి స్వల్ప గాయాలు



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో అదుపుతప్పి అదివారం రాత్రి కారు ఎస్సారెస్పీ కెనాల్లో బోల్తాపడి ఒకరు మృతి చెందగా, నలుగురుకి స్వల్ప గాయాలు అయ్యాయి. వివరాలలోకి వెళ్ళితే జగిత్యాల పట్టణంలోని బీట్ బజారు ప్రాంతానికి చెందిన మేడిపల్లి మండల వార్త రిపోర్టర్ రిజ్వాన్, రమేష్, అక్తర్, కరుణాకర్, కిషన్ ఉన్నారు. కారులో కొండాపూర్ వెళ్ళి వస్తుండగా జగిత్యాల ధరూరులోని రామాలయం వద్ద అదుపుతప్పి కారు ఎస్సారెస్పీ కెనాల్లో బోల్తాపడింది. ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని కారును బయటకు తీసి రిజ్వాన్ చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందారు. రిజ్వాన్‌కు చిన్నారులైన ఒక పాప, బాబు ఉన్నారు.

## న్యాయ వ్యవస్థ పట్ల ప్రజా విశ్వాసం, సంరక్షణకు

# కృషి చేయాలి



- ప్రతి పౌరునికి అందుబాటులో న్యాయ వ్యవస్థ
- రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్
- జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరణలో పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త:** న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సంరక్షించే దిశగా మనమంతా కృషి చేయాలని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అన్నారు. ఆదివారం ధర్మారం మండలంలోని నంది మేడారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరించేందుకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, హైకోర్టు జడ్జీలు పి.నవీన్ రావు, అడ్మినిస్ట్రేషన్ జడ్జి ఎన్‌వి.శ్రవణ్ కుమార్, 14 మంది హైకోర్టు జడ్జిలు విచ్చేశారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు జడ్జిలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, రామగుండం సిపి రెమా రాజేశ్వరీ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్.సురేష్‌బాబులు స్వాగతం పలుకగా, పండితులు వేద మంత్రాల మధ్య పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.

2 లో..

# నిధులున్నా.. నిష్ప్రయోజనమే

- నిధుల విత్‌డ్రాకు తప్పని ఫ్రీజింగ్
- లబోధిబో మంటున్న సర్పంచ్‌లు



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** అప్పులుచేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్‌లకు ఫ్రీజింగ్ సమస్య వెంటాడుతూనే ఉంది. నిధులున్నా నిష్ప్రయోజనంగా మారడంతో నిధుల విత్‌డ్రాకు ఫ్రీజింగ్ సమస్య కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ప్రభుత్వం పల్లె సీమలను మరింత బలోపేతం చేసేందుకు మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం గత కొంతకాలంగా ప్రభుత్వం నిధులు దండిగా విడుదల చేస్తుంది. కొండంత ఆశయంతో గ్రామాలలో మౌలిక సదుపాయాల నిమిత్తం చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు డ్రా చేసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, 15వ ఆర్థిక సంఘం గ్రాండ్‌లకు ఫ్రీజింగ్ చేసింది. ఫలితంగా అభివృద్ధి పనులకు సంబంధించిన చెక్కులు విత్‌డ్రా చేసుకోకుండా పోవడంతో అప్పు.. సప్పు చేసి అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌లు నెత్తి నోరు బాధుకుంటున్నారు.

2 లో..

## మహిళ సంఘాల ఉత్పత్తులకు మంచి అవకాశం

# నాబార్డు వారి సాధికార మేళా

- జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత

16 లో..



**జగిత్యాల,ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకొని ముందుకు వెళ్లినప్పుడే వారు మహిళ సాధికరత సాధించిన వారుగా అవుతారని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు.

## రామగుండం బల్దియాలో

# అసమ్మతి రాగం

- గోవా టూర్‌కు సిద్ధమవుతున్న కార్పొరేటర్లు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నగర కార్పొరేషన్ సంస్థకు చెందిన కార్పొరేటర్లు మేయర్‌పై అసమ్మతి రాగం తలెత్తుతుంది. దరిమిలా కార్పొరేటర్లు గోవా టూర్‌కు సిద్ధం అవుతున్నారు. రామగుండం మున్సిపల్ ఎన్నికలు జరిగిన జనవరి నెలతో మూడు సంవత్సరాలు నిండిపోయాయి. మూడు సంవత్సరాల కాలం నడిస్తే నగర మేయర్‌పై అసమ్మతి తీర్మానం ప్రవేశ పెట్టే అవకాశం ఉంది.

2లో...



# న్యాయ వ్యవస్థ పట్ల ప్రజా విశ్వాసం, సంరక్షణకు కృషి చేయాలి





**మొదటి పేజీ తరువాయి...**

పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించి సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ మాట్లాడారు. తనకు తెలుగు భాషపై మక్కువ ఉందని, చిన్న తనంలో స్వర్గీయ ఎన్టీఆర్ ప్రసంగం విని, ఆయన హిందీ బాష పట్ల ఆశ్చర్యపోవడం జరిగిందని, తెలుగు భాషలో ఇంకా ఆకర్షణీయంగా మాట్లాడేవారు అని తెలిపారు. కోర్టులలో వాడే భాష స్థానిక ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఉంటే మరింత చేరువగా న్యాయ వ్యవస్థ పని చేయగలుగుతుందని ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయ పడ్డారు. నంది మేడారంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పడటం చారిత్రాత్మక అంశం అని, దీని వల్ల ప్రజల సమీపంలో న్యాయం అందే అవకాశం మెరుగవుతాయని అన్నారు. హైకోర్టు జడ్జిస్ పి.నవీన్ రావు పట్ల ఉన్న గౌరవంతో 14 మంది హైకోర్టు జడ్జిలు వచ్చి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభించడంతో శోభ సంతరించుకుందని అన్నారు. జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో 16వేల 465 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, న్యాయ వ్యవస్థలో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి మౌళిక వసతుల మెరుగుదల, నూతన కోర్టుల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్నామని, న్యాయవాదులు, ప్రజలు సైతం సహకరించాలని కోరారు. న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా మనమంతా సమష్టిగా పని చేయాలని, కోర్టులో న్యాయవాదులు జడ్జిల ప్రవర్తన మార్గదర్శకాల మేరకు మర్యాదపూర్వకంగా ఉండాలని సూచించారు. అనంతరం హైకోర్టు జడ్జి జస్టిస్ నవీన్ రావు, అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఎన్వి.శ్రవణ్ కుమార్ మాట్లాడారు. తదనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా బార్ అసోసియేసన్ సభ్యులు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు జడ్జిలను సత్కరించారు. కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి ఎం.నాగరాజు, పెద్దపల్లి బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఆర్.సురేష్‌బాబు, సెక్రటరీ భాస్కర్, ప్రజాప్రతినిధులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీసు, సంబంధిత అధికారులున్నారు.

# రామగుండం బల్దియాలో అసమ్మతి రాగం

**మొదటి పేజీ తరువాయి...**



గత మున్సిపల్ ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీ కూడా మెజారిటీ సాధించనందు వల్ల అప్పుడు టిఆర్ఎస్ పార్టీ రెబల్స్‌గా పోటీ చేసి గెలుపొందిన తొమ్మిది మంది కార్పొరేటర్లు, మరో ముగ్గురు భాజాపా పార్టీ కార్పొరేటర్ల సహకారంతో మేయర్ స్థానంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ బంగి అనిల్ కుమార్ మేయర్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అయితే ఆ సందర్భగా ఒప్పందం ప్రకారం ఇంకా కొంత మొత్తం చెల్లించాలని తెలిసింది. అయితే ప్రసుత్తం గత కొంత కాలంగా మేయర్‌పై అసమ్మతి రాగం తలెత్తినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ విషయంలో కొంత కాలం మౌనంగా ఉన్నప్పటికీ చాప కింద నీరులా అంతా అంతర్గతంగా ప్రచారం జరుగుతుందని చెప్పుకుంటున్నారు. ప్రస్తుతం గోవా టూర్ కూడా డబ్బుల్ గేమ్ లా కనిపిస్తుంది. ఇది వరకే జరిగిన ఒప్పందం ప్రకారం డబ్బులు చెల్లించాలని కొందరు అంటుండగా, మరికొందరు మరొక కార్పొరేటర్‌కు మేయర్‌గా అవకాశం కోసం చూస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. మరో ఇద్దరు కార్పొరేటర్లు మేయర్ పీఠం ఎక్కాలని అత్యంత ఉత్సాహంగా ఉన్నట్లు కూడా కార్పొరేటర్లలో ప్రచారం జోరందుకుంది. తాజా పరిణామాలను రామగుండం ప్రజాప్రతినిధి పరిశీలించి కీలకమైన నిర్ణయం తీసుకుంటారని కొందరు కార్పొరేటర్లు భావిస్తున్నారు.

# వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

**దుగ్గొండి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు జూడో యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసూరిత మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. దేశాన్ని రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం అని చెప్పిన పాలకులు ఒకరికి కూడా ఇవ్వలేదన్నారు. తుపాకి రాముని మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. నాలుగు వేల కిలో మీటర్ల పాదయాత్రను ముగించిన సందర్భంగా జూడో యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ సరఫరామని చెప్పిన పాలకులు పూర్తిగా ఇవ్వడం లేదన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదన్నారు. దళితులకు డబుల్‌బెడ్ రూమ్ అని చెప్పి ఒకరికి కూడా ఇవ్వలేదన్నారు. జూడో యాత్ర ప్రజలకు అండగా నిలువాలన్నారు. అవినీతి పాలనను నిర్మించేందుకు యాత్రను చేస్తున్నామన్నారు. రాభోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేసే విధంగా నిరంతరం కృషి చేయాలన్నారు.



విద్యుత్ బిల్లులు అధికంగా సామాన్య మానవులపై అధికంగా సామాన్య ప్రజలపై పెనుభారం మోపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తోకల శ్రీనివాస రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నాయకులు, హింగోలి రాజేశ్వర్‌రావు, రామారావు, పెండ్యాల రాజు, తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, పాల్వాయి శ్రీనివాస్, పార్వతమ్మ, దేవేందర్‌రావు, నర్సింగరావు, గిన్నె స్వామి, వేముల ఇంద్రేదవ్, కిరణ్‌రెడ్డి, కొలిపాక భాస్కర్, వేముల సాంబయ్య, లక్ష్మణ్‌నాయక్, మంద యాకయ్యగౌడ్, గోపాల్‌నాయక్, కొలిపాక భాస్కర్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తప్పని ఫ్రీజింగ్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇదిలా ఉండగా గ్రామపంచాయతీ జనరల్ ఫండ్ నిధులలో జమ చేసిన ఇంటి పన్ను, వాటర్ ట్యాక్స్ పన్నుల పేరిట వసూలు చేసిన డబ్బులను జమ చేసి తిరిగి విత్‌డ్రా చేసుకోవడానికి మాత్రమే అనుమతించారు. ఇవి కూడా సిబ్బంది వేతనాలకు సైతం సరిపోని దుస్థితి నెలకొనడంతో సర్పంచ్‌లు అప్పు .. సప్పు చేసి ఇబ్బందికి వేతనాలు చెల్లించాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇటీవల ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం గ్రాండ్‌ల క్రింద నిధులు విడుదల చేస్తే రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎస్ఎఫ్‌సీ, జనరల్ ఫండ్ కింద జనరేట్ చేసిన చెక్కులను దారి మళ్ళించి నిధులు విత్‌డ్రా చేయించారు. ప్రతి నెల గ్రామపంచాయతీలో విద్యుత్‌ను వినియోగించుకున్నందుకు వచ్చే వేలాది రూపాయల బిల్లులను సైతం 15వ ఆర్థిక సంఘం గ్రాండ్ నుండి ప్రభుత్వం నిధులు దారి మళ్ళించడంతో 15వ ఆర్థిక సంఘం ఖజానా పూర్తిగా ఖాళీ అయ్యింది. గత కొన్ని రోజులుగా కొన్ని గ్రామపంచాయతీల్లో ఎస్ఎఫ్‌సీ, 15వ ఆర్థిక సంఘం గ్రాండ్‌లలో నిధులు నిల్వ ఉన్నట్లు ఆన్‌లైన్‌లో గణంకాలు కనపడుతున్నా ప్రభుత్వం ఫ్రీజింగ్ చేయడంతో నిధులుండి విత్‌డ్రా చేసుకోలేని పరిస్థితి దాపురించడంతో సర్పంచ్‌లు ఉక్కిరి బిక్కిరికి గురవుతున్నారు. ఇదిలా ఉండగా కేవలం జనరల్ ఫండ్ యొక్క నిధులను మాత్రమే వినియోగించుకునే అవకాశం మాత్రమే ఉండడంతో సిబ్బంది జీతాలు చెల్లించలేక ఒకవైపు .. చేసిన పనులకు బిల్లులు చెల్లించలేక మరోవైపు సర్పంచ్‌లు అప్పుల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీకు గల ఎస్ఎఫ్‌సీ, 15వ ఆర్థిక సంఘం గ్రాంట్‌లపై చేసిన నిధులు విత్‌డ్రా చేసుకునేలా ఫ్రీజింగ్ ఎత్తివేసి గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం ట్రెజరీ కార్యాలయాలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రభుత్వం నుండి నెలవారీగా గతంలో ఎలా అయితే విడుదల చేసిందో అదేతరహాలో ప్రభుత్వం నిధులను విడుదల చేసి గ్రామాల అభివృద్ధి చేయూతనివ్వాలని, పలు గ్రామాల సర్పంచ్‌లు వాపోతున్నారు.

# ఎమ్మెల్యే పెద్దిని సన్మానించిన పద్మశాలి కులబాంధవులు

**నర్సంపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పద్మశాలి భవనానికి రూ. కోటి రూపాయలు నిధులు మంజూరు చేసిన సందర్భంగా పద్మశాలి కులబాందవులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోటి రూపాయలు మంజూరు చేసినందున శుభసందర్భంలో కుల బాంధవులు పురుషులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు. అధ్యక్షులు బాల్నె సర్వేశం మాట్లాడుతూ పద్మశాలి కుల సంఘ ఆత్మగౌరవ భవన నిర్మాణంతో పాటు మార్కండేయ గుడి, స్మశానవాటిక నిర్మాణాలు చేపట్టాలని, మార్కండేయ కాలనీలో మురికి కాలవలు సీసీ రోడ్లు, ఇతర సౌకర్యాల నిమిత్తం అభివృద్ధిలో తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి వెంకటనారాయణగౌడ్, గుంటి కిషన్, జుర్రు రాజు, మండల సంఘ అధ్యక్షులు కుసుమ భద్రయ్య, పొదుపు సంఘాల సమన్వయ కర్త నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కూచనా శ్రీనివాసరావు, కోశాధికారి శ్రీరాముల శంకరయ్య, గడ్డం రాజేందర్, కోదాటి వీరస్వామి, కోడాటి మోహన్‌కృష్ణ, మేరుగు సాంబయ్య, బాల్నె బాల్‌లింగం, వెల్లండి వెంకటేశ్వర్లు, యువజన సంఘం అధ్యక్షులు శ్రీరాముల కోటేశ్వర్, పర్ష శ్రీధర్, మార్కెండేయ కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్, మహిళా అధ్యక్షురాలు వెల్దండి స్వరూప, కోదాటి అనిత, పెండెం భాస్కర్, పెండెం వెంకటేశ్వర్లు, మండల శ్రీను, యువజన సంఘం మహిళా సంఘాల సభ్యులు కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయండి

**మంగపేట ఫిబ్రవరి5, ప్రభాతవార్త**

తెలంగాణా పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సోమవారం నుండి పాదయాత్ర ప్రారంభిస్తున్న సందర్భంగా తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం దిశగా అడుగులు పడుతున్నాయని దీనికి వన దేవతలైన సమ్మక్క-సారలమ్మ పాదాల సన్నిధి నుండి ప్రజా సమస్యలపై పాదయాత్ర చేస్తున్న సందర్భంగా ఆయన పాదయాత్రను విజయవంతం చేయాలని ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్ ఆదివారం పిలుపు నిచ్చారు. మంగపేట మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడలా తిరుగుతూ ప్రజలను చైతన్య పరుస్తూ రేవంత్‌రెడ్డి హాత్‌సేహాత్ జోడో యాత్రను ఫిబ్రవరి6 సోమవారం నాడు తాడ్వాయి మండలం సమ్మక్క-సారలమ్మ ఆలయం నుండి ప్రారంభం కానున్న పాదయాత్రకు పెద్ద ఎత్తున తరలివచ్చి అక్రమ పాలకునుండి మన రాష్ట్రాన్ని కాపాడు కోవాలని నరేష్ ఇలుపు నిచ్చారు.

# ప్రజలకు అందుబాటులో ఉచిత వైద్యాసేవలు



రామగిరి,ఫిబ్రవరి05,ప్రభాతవార్త

మండలంలోని సుందిళ్ళ గ్రామంలో ప్రతి ఆదివారం ప్రజలకు అందుబాటులో ఉచిత వైద్యాసేవలను అందించడంకు మమత ఆసుపత్రి బృందం ముందుకచ్చిందని ఈ సదవకాశంను వినియోగించుకోవాలని ఏఎంసీ చైర్మెన్ దాసరి రాజలింగు అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే ఆదివారం గ్రామంలోని పంచాయితీ కార్యలయంలో ఉచిత వైద్యాసేవలను క్యాంపును మమత ఆసుపత్రి బృందం నిర్వహించగా కమాన్‌పూర్ ఏఎంసీ చైర్మెన్ దాసరి రాజలింగు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాల దృష్ట్యా మమత ఆసుపత్రి వైద్య బృందంతో వారి సేవలను అందివ్వలని మాట్లాడటం జరిగిందని ఈక్రమంలో వారు ముందకచ్చి ఉచితంగా ప్రతి ఆదివారం క్యాంపును ఏర్పాటుచేసి ఓపి, తదితర మెడికల్ చెక్‌ప్‌లు చేయడం జరుగుతుందన్నారు. ఈసదవకాశంను ప్రజల ఒదరూ వినియోగించు కోవాల న్నారు. అదే విధంగా బాలాజీ గైనకాలజిస్ట్ వారు ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహి స్తారని తెలిపారు. ఈసందర్భంగా వైద్యాధి కారిని శాలువతో సన్మా నించారు. అనంతరం వైద్యా సిబ్బంది మాట్లాడుతూ ప్రజలకు ఏలాంటి ఆరోగ్యా సమస్య లున్న తమ క్యాంపుకి వచ్చి తెలిపితే తమ వైద్యులు తగు మెడికల్ చెక్‌ప్‌లు నిర్వహిస్తారని తెలిపారు. ఈక్యార్యక్రమంలో మమత ఆసుపత్రి వైద్యాధికారి టీవి రాజశేఖర్, బిఆర్ఎస్ నాయకులు ఆనంద్, ప్రభాకర్, రాములు, శ్రావణ్, తదితరులున్నారు.

## జోరుగా అక్రమ ఇసుక దందా

రామగిరి,ఫిబ్రవరి05,ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాల్లోకి అక్రమంగా ఇసుకను పదుల సంఖ్యాలో ట్రాక్టర్లో తరలిస్తూ వేల రూపాయాల ప్రభుత్వ ఆదాయంకు దళారులు. ఇసుకాసురులు గండి కొడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని వివిధ గ్రామాల్లోకి పోతారం, గోపాల్‌పూర్, గుంజపడుగు, ఖమ్మంపల్లి, ముత్తారం తదితర గ్రామాల్లోంచి నిత్యం రాత్రిపగలు తేడాలు లేకుండా అందినకాడికి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లో రవాణా చేస్తూ పేద ప్రజలను నుంచి అధిక మొత్తం దోచుకోవడం జరుగుతుందని, అంతే కాకుండా నిత్యం వేల రూపాయాల ప్రభుత్వం ఆదాయంకు గండికొడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అదే విధంగా ఇసుకాసురుల ఈదందాకు దళారుతో పాటు సంబంధిత ప్రత్యేకా విభాగంలోని ఒకరిద్దరూ కిందిస్థాయి సిబ్బంది సహకరిస్తున్నట్టు, నెలవారి మాముల్లు వసూల్ చేస్తున్నట్టు.? జోరుగా ప్రచారం సాగుతుంది.

## కిడ్నీ బాధితురాలికి

## ఆర్థిక సహాయం అందజేత

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలో బిసి కాలనీకి చెందిన మీనాక్షి అనే మహిళ రెండు కిడ్నీలు చెడిపోయి వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయంకై ఎదురు చూస్తుండగా ఆదివారం మల్యాలలోని మేరు సంఘం ఆధ్వర్యంలో వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు సంఘం అధ్యక్షులు రామగిరి మునిందర్ ఆధ్వర్యంలో రూ. 20 వేల ను బాధితురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు సోన్నాకుల శ్రీనివాస్, కార్యదర్శి రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు రామగిరి మురళి, గౌరయ్య, మాడిశెట్టి నాగేష్, రాపర్తి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బిజెపి మధ్య చికటి ఒప్పందం

**లిక్కర్ స్కాం, అదానీ ఆస్తులపై చర్చలేవి**

**బిసి రిజర్వేసన్ బిల్లు అమోదించకపోతే గ్రామాల్లో తిరగనివ్వం**

**కుటుంబ పాలన కాకపోతే మీ కుటుంభానికే మంత్రులు ఎందుకు**

**బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



పెగడపల్లి - ప్రభాతవార్త :

బిఆర్ఎస్ బిజెపి పార్టీల మధ్య చీకటి ఒప్పందం కుదిరిందని రెండు పార్టీలు ఒక్కటై కావాలని లిక్కర్ స్కాం, ఆదాని ఆస్తులపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించడం లేదని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. బిఎస్‌పి పార్టీ అధ్వర్యంలో 173 రోజులుగా చేపడుతున్న బహుజన రాజ్యాధికార యాత్ర ఆదివారం ధర్మపురి నియోజకవర్గ పెగడపల్లి మండలంలో సాగింది. సుద్దపల్లి, బతికపల్లి, నామాపూర్, కీచులాటపల్లి, ల్యాగలమర్రి, ఏడూమోటలపల్లి, పెగడపల్లి గ్రామాల గుండా యాత్ర కొనసాగింది. గ్రామాలలో ప్రజలు పెద్ద ఎత్తున ప్రవీణ్ కుమార్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి రెండు పార్టీలు ఏకమై బీసీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. రిజేర్వేషన్ పెంచె బిల్లు ఆసెంబ్లీలో ప్రవేశ పెట్టకుండా కుట్ర చేస్తున్నారని, ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో బిసి రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించకపోతే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను గ్రామాలలో తిరగనివ్వమని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం ప్రజలను విభజిస్తూ మనువాదాన్ని పెంచి పోషిస్తుందని బాడా బాబుల కోసమే పని చేస్తుందన్నారు. రాష్ట్రప్రజలంత కుటుంబ సభ్యులమని ప్రకటించిన కేటీఆర్ ప్రజలందరి చేతిలో ఆస్తులు లేవని, కేవలం దొరలకే పాంహౌజ్‌లు, సొంత విమానాలు, మంత్రి పదవులు మీ కుటుంభానికే ఎందుకు ఉన్నాయో సమాధానం చెప్పలన్నారు. ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి పేద ప్రజలకు ఎలాంటి సహాయం అందిచటం లేదని, దళిత బంధు, మూడు ఎకరాల భూమి, రెండు పడక గదులు ఇళ్ల ఎంత మందికి ఇచ్చారో చెప్పాలన్నారు. పేదలకు న్యాయం చేయని మంత్రి రాజీనామ చేయాలని డిమాండు చేశారు. ఈ రాష్ట్రాన్ని పాలించే నైతిక హక్కు బిఎస్‌పి పార్టీకి ఉందని బిఎస్‌పి పార్టీని వచ్చే ఎన్నికలలో గెలిపించి ప్రగతి భవన్‌కు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎప్‌పి పార్టీ జిల్లా ఇంచార్జ చిర్ర శంకర్, మద్దెల నారయణ, జిల్లా అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ నక్క విజయ్ కుమార్, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ మద్దెల నారయణ, మండల అధ్యక్షులు నక్క గంగాధర్, బీసీ సెల్ మండల అధ్యక్షురాలు ముంజ లీలా గౌడ్, నాయకులు షాహినా భేగం, దీకొండ అజేయ్, సీపెల్లి బాబు, బెజ్జంకి అజేయ్, కొత్తూరి శంకర్, చెట్ల రాజు, దీకొండ రాజ్‌కుమార్, పెంట మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న సింగరేణి డైరెక్టర్లు

రామగిరి,ఫిబ్రవరి05, ప్రభాతవార్త



మండలంలోని సుందిళ్ళ గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామిని సింగరేణి సంస్థలో ఇటీవలే నూతనంగా నియమకమైనా డైరెక్టర్లు ఏన్‌వికె శ్రీనివాస్, గోపవరం వెంకటేశ్వర రెడ్డిలు ఆదివారం దర్శించుకున్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సుందిళ్ళ గ్రామంలోని కోరిన కోర్కిలు తీర్చే మహిమ అని పేరుగాయించిన శ్రీలక్ష్మీనరసింహుడు ఉన్నాడు. ఈక్రమంలో సింగరేణి సంస్థలో ఇటీవలే నూతనంగా నియమకైనా ఇద్దరు డైరెక్టర్లు ఏన్‌వికె శ్రీనివాస్‌ను డైరెక్టర్ ఓపి,ఆపరేషన్‌గా, అదే విధంగా గోపవరం వెంకటేశ్వరరెడ్డి డైరెక్టర్ పిపి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్టులు దర్శించుకొని ప్రత్యేకపూజలను నిర్వహించారు. ఈసందర్భంగా వారు సింగరేణి సంస్థ మరింత అభివృద్ధి చెందాలని, అదే విధంగా ప్రమాదరహిత గనులుగా బొగ్గ ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవాలని వేడుకున్నారు. ఈసందర్భంగా ఇద్దరు డైరెక్టర్లును కమాన్‌పూర్ ఏఎంసీ చైర్మెన్ దాసరి రాజలింగు శాలువాలతో సన్మానించారు. అనంతరం అర్చకులతో కలిసి తీర్థప్రసాదాలను అందించారు. ఈకార్యక్రమంలో ఆర్జీ31 సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, తదితరలున్నారు.

## ట్రాక్టర్‌తో విద్యుత్ స్తంభం తొలగిస్తుండగా విరిగి పడి డ్రైవర్ మృతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.





పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బంధంపల్లికి చెందిన చిట్టవీణ సంతోష్ (33) స్థానిక పెద్దమ్మ నగర్‌లోని ఖాళీ స్థలంలో ఉన్న కరెంట్ స్తంబాన్ని ట్రాక్టర్‌తో తొలగిస్తుండగా, ప్రమాదవశాత్తు స్తంభం ఒక్కసారిగా విరిగి సంతోష్‌పై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పెద్దపల్లి ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం మృతునికి భార్య రజిత, కుమారుడు మణిదీప్, కూతురు సహస్ర ఉన్నారు. ఒక సంవత్సర కాలం నుంచి భూతగడ్డ సారయ్య వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా సంతోష్ పని చేస్తున్నాడని తెలిపారు. నక్క శ్రీనివాస్ తన భూమిలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని సారయ్యకు పని అప్పగించగా, సారయ్య డ్రైవర్ కొనసాగుతున్న సంతోష్‌ను ఈ పనులకు పురమాయించాడు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం 6గంటల సమయంలో శ్రీనివాస్‌కు సంబంధించిన భూమిలోని ఉన్న విద్యుత్ స్తంబాన్ని తొలగించేందుకు సంతోష్ ట్రాక్టర్‌తో తొలగింపు పనులు చేపడుతుండగా, స్తంభం ఒక్కసారిగా విరిగి సంతోష్‌పై పడటంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. రాత్రి 8గంటల సమయంలో మృతుని బావ రాజు సంతోష్‌కు ఫోన్ చేయడంతో ఎలాంటి సమాధానం రాకపోవడంతో ట్రాక్టర్ యాజమాని సారయ్యకు ఫోన్ చేయగా, పొంతన లేని సమాధానం చెప్పడంతో మృతుని బంధువులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సంతోష్ మృతదేహాన్ని చూసిన భార్య, అతని కుటుంబ సభ్యులు, బంధువులు ఒక్కసారిగా బోరున విలపించారు. ఈ సంఘటన జరిగినా కూడా విషయాన్ని తెలుపక పోవడంపై కుటుంబ సభ్యులు, బంధువులు ఆగ్రహించడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సంఘటన స్థలాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరిశీలించారు. నష్టపరిహారం చెల్లించాలంటూ ట్రాక్టర్ యాజమాని సారయ్య ఇంటి వద్దకు మృతదేహాన్ని తీసుకెళ్లి ఆందోళనకు దిగారు. మృతుని భార్య రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ కె.రాజేష్ తెలిపారు.

# రేవంత్ రెడ్డి పాదయాత్ర అంటేనే కేసీఆర్‌కు వెన్నులో వణుకు

**-- రేవంత్ రెడ్డి పాదయాత్రతో కేసీఆర్ పీఠం కదలడం ఖాయం**

**-- కాంగ్రెస్ నాయకుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి సోమవారం నుండి ప్రారంభించే హాత్ సే హాత్ జోడో పాదయాత్ర అంటేనే కేసీఆర్ కు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు వెన్నులో వణుకుపుడుతుందని కాంగ్రెస్ నాయకుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అన్నారు. తెలంగాణ సెంటిమెంట్ ను అడ్డం పెట్టుకుని రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ 9 సంవత్సరాలు గడిచినప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష అయిన నీళ్ళు, నిధులు, నియమకాలు అనే సిద్ధాంతాన్ని వదిలిపెట్టి నేనే నా కుటుంబం, దోచుకోవడం, దాచుకోవడం అనే సిద్ధాంత ంతో ముందుకు పోతు ందని ఆరోపించారు. కేసీఆర్ దుర్మార్గానికి చరమ గీతం పాడడానికే రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తు న్నాడని పాదయాత్రను అడ్డుకోవడం కోసం కేసీఆర్ అనేక రకాల ప్రయ త్నాలు చేస్తున్నారని ఆరో పించారు. కేసీఆర్ కుట్ర లను కాంగ్రెస్ కార్య కర్తలు దీటుగా ఎదుర్కొని రేవంత్ రెడ్డి పాదయాత్రను విజయవంతం చేస్తామని పేర్కొన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని, గ్రామాల్లో రైతులు దగ్గరికి వెళ్ళి కరెంటు గురించి బిఆర్ఎస్ నాయకులు అడిగి తెలుసుకుని మాట్లాడాలని వారికి సూచించారు.



ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతాంగానికి 24 గంటలు నాణ్యమైన కరెంటు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ఎప్పటి కప్పుడు ప్రభుత్వంపై పోరాడుతూ ప్రజలకు, విద్యార్థులకు అండగా ఉండే ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూరి వెంకట్ ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని రాజేశ్వర్ రావు తీవ్రంగా ఖండించారు. వెంటనే అతనిపైన పెట్టిన అక్రమ కేసులను తీసివేసి, అతనికి కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రాజేశ్వర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వానరానికి అంత్యక్రియలు నిర్వహించిన కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని సుమన్ మీ సేవ ముందు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై వానరం మృతి చెందింది. వానరం మృతి చెందిన విషయం 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బందిని పిలిపించి వానరానికి పూలదండ వేసి సాంప్రదాయ బద్ధంగా పూడ్చి పెట్టి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వరాజ్ గౌడ్, పాత రాజేష్, నరేందర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిగ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

**- కొనేరుపల్లి కోటిశ్వరుపల్లిగా మారింది**

చొప్పదండి ప్రభాతవార్త:



కొనేరుపల్లి గ్రామంలో గ్రామ పంచాయితి నూతన భవనం అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చొప్పదండి నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని కోనేరుపల్లి గ్రామంలో ఇరువై లక్షల రూపాయలతో నూతన గ్రామ పంచాయితి భవనం అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రారంభించారు. దళితబందు పథకం ప్రవేశపెట్టి దళితులను ఆదుకున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అని కొనియాడారు. ఈ అభివృద్ధిలో కోనేరుపల్లి కోటేశ్వరపల్లిగా మారిందని నామకరణం చేశారు. చొప్పదండి నియోజకవర్గ కేంద్రమైన గత పాలకులు పట్టించుకున్న పాపన పోలేదని విమర్శించారు. బిజేపి ఎమ్మెల్యే ఈటేల రాజేందర్ దళితబందు, రైతుబందు, పథకంపై ప్రజలలో అపోహలు లేపుతూ ప్రజలను తప్పుదొవ పట్టిస్తున్నాడని అతని మాటలు ప్రజలు నమ్మవద్దని అన్నారు.

## భక్తుడు పొగొట్టుకున్న సెల్‌ఫోన్ అందించిన ఏఎస్ఐ

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంకు తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శనానికి వచ్చిన సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలం గాగిల్లిపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అనే భక్తుడు ఆదివారం స్వామివారి దర్శనం అనంతరం పోలీస్ అవుట్ పోస్ట్ ముందు కూర్చుని తన సెల్‌ఫోన్ మర్చిపోయాడు. దీంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ సెల్‌ఫోన్ స్వాధీనం పరుచుకుని దానికి సంబంధించిన వివరాలను సేకరించి భక్తుడు శ్రీనివాస్ రెడ్డికి సెల్‌ఫోన్‌ను ఏఎస్ఐ శ్రీనివాస్ అందజేశారు.

## సాయిబాబా ఆలయానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సాయిబాబా ప్రధాన ఆలయానికి చొప్పదండి పట్టణమునకు చెందిన తాటిపెల్లి అంజయ్య లక్ష్మి దంపతులు ఆలయ చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డికి 51116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్‌మాట్లాడుతూ సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన మార్చి నెల 9న గురువారం నిర్ణయించడం జరిగిందని, 6,7,8,9 తేదీలలో సోమ, మంగళ, బుధ,గురువారంరోజులలో శోభయాత్ర హోమ యజ్ఞం, చండీయాగం, ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఆలయ నిర్మాణానికి దాతలు స్వచ్చందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇస్తుండడం అభినందనియమని దాతలను కొనియాడారు. దాతల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు శరవెగంగా జరుగుతున్నాయని, ట్రస్టు సభ్యులు ఆలయ నిర్మాణ పనులు పర్యవేక్షించి తమవంతుగా మీ తరుపున స్నేహితులు గాని, బందువుల ద్వారా గాని ట్రస్టు సభ్యులను చెర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దండె లింగన్న, గుర్రం ఇంద్రసేనా రెడ్డి, యేలిగేటి సుధాకర్, కటుకం మహేష్, కొల్లూరి ఆనందం, గుర్రంమల్లారెడ్డి, సిరిపురం రాజు, కాసం శ్రీనివాస్, సిరిపురం తిరుపతి, చిదుర సతీష్, బొల్లం సాంబమూర్తి, బొల్లం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ మహాసభ మల్యాల మండల అధ్యక్షునిగా మల్లేశం

మల్యాల, ప్రభాత వార్త:

అఖిల భారత యాదవ మహాసభ మల్యాల మండలం శాఖ అధ్యక్షునిగా రామన్నపేట గ్రామానికి చెందిన క్యాతం మల్లేష్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన యాదవ మహాసభ సమావేశంలో మల్యాల మండల నూతన కమిటిని జిల్లా అధ్యక్షులు పలువురు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా క్యాతం మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా మెరుగు భీమయ్య, కార్యదర్శిగా



మేడిపల్లి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా జంగిలి హనుమంతు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్య క్షులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహసభ నాయకులు గొట్టే హనుమాన్లు, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, ఘనవేణి మల్లేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, లక్ష్మణ్, ముఖేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలో గల మూడు బజార్ల పద్మశాలి సంఘం సభ్యులు ఆదివారం సమావేశం ఏర్పాటు చేసుకుని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండు సంవత్సరాల పాటు కొనసాగే ఈ కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా కొక్కుల నాగభూషణం ఎన్నిక కాగా, అధ్యక్షులుగా కొక్కుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఆడవాలా కృష్ణ, కార్యదర్శిగా కొక్కుల బాపన్న, కోశాధికారిగా కొక్కుల కుమార్ లు ఎన్నికయ్యారు. కాగా సంఘం డైరెక్టర్లుగా కోకిల శేఖర్, దూడం శ్రీకాంత్, కొక్కుల శ్రీనివాస్‌లు కూడా ఎన్నుకున్నట్లు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు.

## మండల రెడ్డి సంఘం అధ్యక్షులుగా నరసింహా రెడ్డి

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం రెడ్డి సంక్షేమ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నేరెళ్ళ భూమారెడ్డి, అధ్యక్షులుగా లంబాడిపల్లికి చెందిన ముత్యాల నరసింహారెడ్డిను ఎన్నుకున్నారు. కాగా ఉపాధ్యక్షులుగా గోపు బాపిరెడ్డి, కేతిరెడ్డి తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి అంజిరెడ్డి, కోశాధికారిగా సంత వెంకట రెడ్డి, ముఖ్య సలహాదారులుగా దొంగ ఆనంద రెడ్డి, ముదుగంటి రాజారెడ్డిలు ఎన్నుకున్నట్లు సంఘ అధ్యక్షులు నరసింహ రెడ్డి తెలిపారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మి కుంట మండలం లోని విలా సాగర్ గ్రామానికి చెందిన జమ్మికుంట మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు సిరిసేటి అశోక్ కుమార్ గౌడ్ తండ్రి సిరిసేటి గోపయ్య గౌడ్ ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## అక్రమ నిర్మాణాలను తొలగించిన ఆలయ అధికారులు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ధర్మశాల భూముల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను ఆలయ ఈవో వేణుగోపాల్ ఆధ్వర్యంలో సిబ్బంది తొలగించారు.ఆదివారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్లో ధర్మశాల భూమిలోని అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించారు.ఈ సందర్భంగా ఈవో వేణుగోపాల్ మాట్లాడుతూ దేవాలయ భూముల్లో అక్రమ నిర్మాణాలను,కట్టడాలకు ఎలాంటి చోటులేదన్నారు.అక్రమ నిర్మాణాలను ఉపేక్షించమని,అక్రమ నిర్మాణాలను చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఈవో హెచ్చరించారు.ఆయన వెంట దేవాదాయ శాఖ సిబ్బంది కొంద్ర రవి,భార్గవ ఉన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

### పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ శ్రావణి

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ మండలం అంబారిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత స్వామి వార్ల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆదివారం మంగళ వాయిద్యాలు నడుమ ఉత్సవ మూర్తులకు కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోత్సరణల మద్య కళ్యాణం కమనీయంగా సాగింది.ఈ సందర్భంగా జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ పట్టు వస్త్రాలు,మంగళ సూత్రాలు అందజేసి వేడుకల్లో పాల్గొన్నారు.ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణలతో మార్మోగింది.కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలించారు.ఈ కార్యక్రమంలో బారాసా సీనియర్ నాయకులు జితేంధర్ రావు,సర్పంచ్ గొడిసెల గంగాధర్,ఉప సర్పంచ్ పొగుల నారాయణ,ఆలయ కమీటి చైర్మన్ గొనెల బక్కన్న,వైస్ చైర్మన్ ఊరేడి గంగాధర్,అడెపు సత్యం,ఆలయ అధికారులు,భక్తులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మకు మొక్కులు

*వీర్నపల్లి, ప్రభాతవార్త:*



వీర్నపల్లి మండలం శాంతినగర్లో ఆదివారం సమ్మక్క సారలమ్మ ఆలయంలో చిన్న జాతర నిర్వహించారు. గిరిజన సంప్రదాయాల ప్రకారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాలతో మూల విరాట్లను అభిషేకించి అలంకరించారు. అనంతరం మంగళహారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జ్యోతి రాజునాయక్, పూజారులు గన్యానాయక్, జుంకీలాల్, దేవేందర్, రాజు, రామ్చంద్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన కలెక్టర్ రవికి సీనియర్ సిటీజన్ల సన్మానం

### కలెక్టర్ రవి అభివృద్ధి పనులు చిరస్థాయిగా ఉంటాయి జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*




జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరుపాక్షి గార్డెన్లో జగిత్యాల జిల్లా కలెక్టర్గా మూడేళ్లకాలం పనిచేసి మహబూబ్నగర్ జిల్లాలకు బదిలీపై వెళ్లిన కలెక్టర్ గుగులోతు రవిని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి సన్మానించి జిల్లా సీనియర్ సిటిజన్స్,పెన్షనర్స్ అసోసియేషన్స్ సంఘాలు సన్మానించి వీడ్కోలు పలికారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ తరపున మెంమో ంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆయనతో మత అసోసియేషన్స్ అనుబంధంను,ఆత్మీయతను వివరిస్తూ సీనియర్ సిటిజన్స్కు చేసిన అందించిన సేవలు,అభివృద్ధి పనులను వివరిస్తూ కొనియాడారు.కరోనా కాలంలో సీనియర్ సిటిజన్స్కు టీకాలు కోసం ప్రత్యేక క్యూ ఏర్పాటు చేశారన్నారు.కలెక్టర్ ఇచ్చిన సూచనలు మేరకు జిల్లా వైద్యాధికారి పి.శ్రీధర్,ఆర్డీవోలు,తహశీల్దార్లు,వైద్య సిబ్బంది కరోనా సమయంలో సకాలంలో అందించిన సేవలను ఎన్నో ప్రాణాలు కాపాడారని కృతజ్ఞతలు తెలిపారు. వయోవృద్ధుల అంత ర్జాతీయ దినోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహింపజేశారని,జిల్లాలో కోటి రూపాయల మేరకు మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో ఏర్పాటు అయిన వృద్ధాశ్రమానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని,సమీకృత కలెక్టరేట్ నిర్మాణం,మెడికల్ కాలేజి ప్రారం భించడం కలెక్టర్ రవి హయాంలో జరగడం చిరస్థాయి గుర్తింపు నిచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు వితరణ

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ (మల్లన్నపేట్, శంకర్రావుపేట్) గ్రామానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు ఆదివారం టిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు చెవుల రవీంధర్ (రవీంద్ర టైర్స్) క్రికెట్ జెర్సీలు బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా క్రీడాకారులు చెవుల రవీంధర్కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు అవారి చందు,యువజన విభాగం నాయకులు రాం చందర్రెడ్డి, కూన రాజేంధర్,రాజశేఖర్రెడ్డి,బోనగిరి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా నల్లగొండ నృసింహుని రథోత్సవం

### భారీగా తరలివచ్చిన భక్తులు

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*



కొడిమ్యాల మండలంలోని నల్లగొండ నృసింహుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది.ఈ బ్రహ్మోత్స వానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.రథోత్సవం సాగుతుండగా భక్తులు దానిని ముందుకు లాగారు.రథంపైకి కోళలను విసురుతూ తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిలి మల్లేషం, ఆలయ ఈవో మారుతి,సినీయర్ అసిస్టెంట్ లక్ష్మిరాజం, పూజారి శ్రీనివాసచార్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ఆమోదించాలి

### 13న రెండు రాష్ట్రాల రోడ్ల దిగ్బంధనం నమూనానే ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



అన్ని చోట్ల వర్గీకరణకు అండగా ఉండి అధికారంలోకి వచ్చాక కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వర్గీకరణ ఊసెత్తక మాదిగల ఆత్మాభిమానాన్ని దెబ్బతీసిన కేంద్రంలోని బిజెపి వైఖరికి నిరసనగా,నమూనాగా ఈనెల 13న హైదరాబాద్-విజయవాడ రెండు రాష్ట్రాల రోడ్ల దిగ్భంధనం చేపడుతామని ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చెప్పారు.ఆదివారం జగిత్యాల ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కేంద్రంలో యుపిఎ ప్రభుత్వం అధికారంలో ఉన్న 1994 నుంచి బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తువ చ్చిందన్నారు. యుపిఎ సర్కారుకు లేఖలు రాయడం వర్గీకరణ ఉద్యమాల్లో బిజెపి పార్టీ పాల్గొంటూ వచ్చిందని మంద కృష్ణ అన్నారు.ఆనాటి నాయకుల్లో ఎల్కె.ఆద్వాని,సుష్మాస్వరాజ్,బిజెపి జాతీయ అధ్యక్షులు గడ్కరిలతో పాటు ఎందరో ఉన్నార న్నారు.కేంద్రంలో బిజెపి ఎన్డీయే సర్కారు అధికారం లోకి వచ్చి 8 ఏండ్లు గడుస్తున్నా షెడ్యూల్ కులాల వర్గీకరణ బిల్లును పట్టించు కోవడం లేదన్నారు.ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు రోడ్లను దిగ్బందనం చేయడానికి మాదిగలు,ఉపకులాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. కేంద్రంలోని బిజెపి ఇచ్చిన వందరోజుల్లో వర్గీ కరణ బిల్లు పార్లమెంట్ ఆమోదం కాక మాదిగలు ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మాదిగలను మోసం చేస్తూ బిజెపి ముందుకు పోవాలని చూస్తోందని మాది గల తడాఖా ఏందో చూపిస్తా మన్నారు. ఆ సమయంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మంత్రులు బండారు దత్తాత్రేయ, కిషన్రెడ్డిలు ఉన్నారని మందకృష్ణ మాదిగ గుర్తు చేశారు. వర్గీకరణకు అనుకూలంగా మద్దతిస్తూ, అనుకూల లేఖనిచ్చి వందరోజుల్లో బిల్లు పెడతామని మాది గలను మోస చేసిన కేంద్ర బిజెపి వంచనకు నిరసనగా ఈనెల 13న తలపెట్టిన హైద్రాబాద్ -విజయవాడ రహదారుల దిగ్బంద నానికి పెద్ద ఎత్తున మాదిగలు, ఉపకులాలు తరలి రావాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక అనాదలంటూ లేకుండా చేస్తామని దేశం గర్వ పడేలా ఒక చట్టాన్ని తెస్తామని ముఖ్యమంత్రి ప్రకటించి 7 ఏండ్ల 7 నెలల 6 రోజులైంద న్నారు. ఇప్పటికి అనాథల సంక్షే మంపై ప్రభుత్వా నికి పట్టింపు లేద న్నారు. తల్లిదండ్రులు లేని అనా ధాలకు ప్రభుత్వమే అమ్మ నాన్న అవుతుందన్న హామీలకు ఇప్పటికి అతిగతిలేదన్నారు.2022 జనవరి 2న రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం చేసిన తీర్మానాలను మంత్రి కేటిఆర్ మీడియా ముందు అక్కడికే పరిమితమయ్యాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి కారణం అనాధాలకు ఓటు హక్కు లేకపోవడంతో భారతీయ పౌరులైన రాజ్యాంగ ఫలాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ప్రస్తుతం రూ.10 లక్షల మంది అనాథల ఉన్నారని వీరికి అండగా ఎమ్మార్పిఎస్ ఉంటుందని మందకృష్ణ మాదిగ చెప్పారు.అనాథల అండగా ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా అనాథల అరగోస పేరిట ఈనెల 15న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందట దీక్షలను చేపడుతున్నామని మందకృష్ణ మాదిగ చెప్పారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వానికి అనాథలపై చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలను,మంత్రివర్గ ఉప సంఘం తీర్మానాలపై ఒక సమగ్ర చట్టం తేవాలని ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎమ్మార్పిఎస్, ఎంఎస్ ఎఫ్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

**-ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి**
**-బిజెపి పట్టణ ఇంచార్జి శీలం వేణు**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బిజెపి పట్టణ ఇంచార్జి శీలం వేణు తెలిపారు. ఆదివారం పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ అధ్యక్షతన పట్టణ కార్యవర్గ సమావేశం జరిగింది. కాగా ఈనెల రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు స్ట్రీట్ కార్నర్ సమావేశాలు ఈనెల 10 నుంచి 25వరకు నిర్వహించనుండగా పట్టణంలో ఈనెల 19 నుంచి



21వరకు స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించనున్నట్లు దిశానిర్దేశం చేశారు. ఈమేరకు పట్టణ ఇంచార్జి శీలం వేణు మాట్లాడుతూ బిజెపిని బూత్ స్థాయిలో బలోపేతం చేయా లని ఎన్నికలు ఎప్పు డూ వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరుట్ల నియోజకవర్గంలో బిజెపి జెండాను ఎగురవేయాలని కార్య కర్తలకు సూచించారు. ఈ కార్నర్ మీటింగ్‌కు ఇంచార్జిలను నియ మించి నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, నాయకులు సురభి నవీన్‌కుమార్, మన్నె గంగాధర్, కౌన్సిలర్ సుజాత, బిజెవైఎం, బిజెపి నాయకులు దొనికెల నవీన్, సుంకెట విజయ్, ఆర్మూర్ రంజిత్, బొడ్లగౌతం, కలికోట శ్రీకాంత్, మిట్టపల్లి శివ, సుంకె అశోక్, పుల్ల సౌజన్య, కలాలి రాజరెడ్డి, ఎదులాపురం కుమార్, శ్రీనివాస్, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని బోయవాడలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శ్రీలక్ష్మీ నృసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 3న మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఉదయం 6గం.లకు స్వామి వారి అభిషేకం, సాముహిక సత్యనారాయణ వ్రత కార్యక్రమాలు వేదమంత్రోచ్ఛరణాల మధ్య వేదపండితులు ఘనంగా జరిపారు. కాగా ఈనెల 7న శ్రీలక్ష్మీనృసింహస్వామి కళ్యాణ మహోత్సవం జరగనుందని ఇట్టి మూడు రోజులు మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించబడునని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన తోకల శ్రీను, బొల్లె నారాయణ, గడ్డం చిన్నమ్మల కుటుంబాలను కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి తన సంతాపాన్ని తెలియపరిచారు. ఆయన వెంట మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు పిడుగు తిరుపతిరెడ్డి, మెట్‌పల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇల్లెందుల ప్రశాంత్, గ్రామశాఖ అధ్యక్షుడు బండి ప్రశాంత్, నాయకులు ఉస్మాన్, పుప్పాల గంగాధర్, డబ్బారాజరెడ్డి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంఖుస్థాపన

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం తక్కలపల్లి, మ్యాడంపల్లి గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ, సిసి రోడ్ల పనులకు ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాభివృద్ధిలో గ్రామాల ప్రగతి ధ్యేయంగా సిఎం కేసీఆర్ పనిచేస్తున్నారని, బిజెపి, కాంగ్రెస్ మాటలు నమ్మొద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, బిఆర్ఎస్ నాయకులు జనగాం శ్రీనివాస్, సర్పంచులు రౌతు గంగా మహేశ్వరి, కుమారస్వామి, తాటిపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు బెజ్జంకి చిన్న దుర్గయ్య, నాయకులు ఎడపల్లి అశోక్, రౌతు రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్ళాలి

**-బిజెపి యువ నాయకుడు సురభి నవీన్‌కుమార్**

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై బిజెపి కార్యకర్తలు గడపగడపకు వెళ్ళి అవగాహన కల్పించి రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కృషి చేయాలని బిజెపి యువ నాయకుడు సురభి నవీన్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని వెల్లుల్ల గ్రామంలో బిజెపి మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి యువ నాయకుడు సురభి నవీన్‌కుమార్ మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలందరూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించి తెలంగాణ ప్రజలకు నిరంకుశ పాలన నుండి విముక్తి కల్గించేందుకు కృషి చేయాలని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ రాష్ట్రం, కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జంగిటి శ్రీధర్, మారు జనార్ధన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, బోగ గంగాధర్, గుగ్లావత్ గంగాధర్, విజయలక్ష్మి శక్తి కేంద్ర ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ మండల స్థాయి సమావేశం

రామడుగు ప్రభాతవార్త:



బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఒంటెల కర్ణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం ఆదివారం మండల కేంద్రంలోని వైశ్యభవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాకర్ మాట్లాడుతూ ఈనెల 10 నుండి స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు ఏర్పాటు చేసి బూత్ కమీటీలు పూర్తి వేయాలని సూచించారు. ప్రతి కార్యకర్త కష్టపడి రాబోయే రోజుల్లో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ వైద రామానుజం, జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్, పురంశెట్టి చంద్రమౌళి, ఎంపిటిసి సభ్యులు మోడి రవీందర్, యువమోర్చా అధ్యక్షులు దురుశెట్టి రమేష్, దళిత మోర్చా అధ్యక్షులు చంటి జితేందర్, కిసాన్‌మోర్చా అధ్యక్షులు ఎడవెల్లి రాజిరెడ్డి, మండల ఉపాధ్యాక్షులు కల్లెం శివ, అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మీనృసింహా స్వామి బ్రహోత్సవాలు

**-పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని వివిరావుపేటలో శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా ఆదివారం జాతర వైభవంగా జరిగింది. ఇట్టి బ్రహోత్సవాల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోతు శేఖర్, మాజీ సర్పంచ్ జలపతిరెడ్డి, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజరెడ్డి, రఫీ, నాయకులు మరిపెల్లి మల్లయ్య, పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, కోటగిరి ఆనంద్, సామంతుల సతీష్, వానం రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే

రామడుగు ప్రభాతవార్త:



పేదింటి ఆడబిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలు కొండంత భరోసానిస్తున్నాయని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామంలో ఆరుగురు లబ్దిదారులకు 600696 విలువల గల చెక్కులను నేరుగా ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలు అవుతున్నాయా అని ప్రశ్నించారు. ప్రతి గ్రామంలోసిసి రోడ్ల నిర్మాణంతో పాటు పలు నూతన గ్రామ పంచాయితి భవనాల నిర్మాణానికినిధులు మంజూరు చేశామని తెలిపారు. అనంతరం దేశరాజుపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, ఎంపిటిసి సభ్యుడు వంచ మహేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుడు సునీల్‌రెడ్డి పాదయాత్ర

**- మహాదేవపూర్ నుండి ప్రారంభమైన ప్రజాచైతన్య యాత్ర**

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం మంథని ప్రాంత అభివృద్ధి కోసం అండగా ఉండటానికి గాను భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మంథని నియోజకవర్గంలోని మహాదేవపూర్ నుండి ప్రజాచైతన్య యాత్ర పేరుతో పాదయాత్రను ప్రారంభించారు. మహాదేవపూర్ పట్టణంలోని ఊట్ల పోచమ్మ తల్లి దగ్గర ప్రత్యేక పూజలు మాజీ ఎంపి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటసా ్వమి తో కలసి చేసిన అనంతరం ఈ పాదయాత్రను ప్రారంబించారు. ఈ సందర్భంగా సునీల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రజాచైతన్య యాత్ర అన్నారం గ్రామం నుండి ప్రారంభించటానికి కారణం ఇక్కడ ప్రజలు కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా ఎక్కువగా నష్టపోయిది వీరేనని ఆయన అన్నారు. ఇక్కడి నుండే ప్రజల్లో చైతన్యం తీసుకరావటానికి ఈ యాత్రను ప్రారంభించటం జరిగిందన్నారు. బిజెపి పార్టీ తెలంగాణ నుండి కెసిఆర్ అవినీతి పాలనను తరిమి వేయటానికి కంకణం కట్టుకుందన్నారు. దీనిలో భాగంగానే మంథని నియోజకవర్గం ప్రజలను చైతన్య వంతుల్ని చేయటానికి గ్రామ గ్రామాన ప్రజాచైతన్య యాత్రద్వార ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశాడన్నారు. ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో అన్నారం తోపాటు అనేక గ్రామాల రైతులు నష్టపోతున్నారని ఈ ప్రాంతంలో అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూంలు లేవని, రైతు రుణ మాఫీలు లేవని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్, యాత్ర ప్రముఖ్ వెన్నంపల్లి పాపయ్య, పెద్దపల్లి జిలా ్ల ఇంఛార్జీ రావుల రామ్‌నాథ్, నియోజకవర్గం ప్రబరి అనిల్‌రెడ్డి, బిజెపి నాయకులు పోతరవేన క్రాంతి కుమార్, నాంపల్లి రమేశ్, చిలువేరి సతీష్‌కుమార్‌తో పాటు నియోజ కవర్గంలోని బిజెపి మండల అధ్యక్షులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.




## మంథనిలో ఘనంగా రామదాసు సంకీర్తనల ఆలాపన

మంథని - ప్రభాతవార్త



శ్రీభద్రాచల రామచంద్రస్వామి ధర్మ ప్రచార నిమిత్తం పట్టణంలోని సుభాష్‌నగర్‌లోని వీరాంజనేయస్వామి దేవాలయంలో శనివారం రాత్రి శ్రీ రామదాసు పునర్వసు రాగ నీరాజనం కార్యక్రమం నిర్వహించారు. గట్టు మాధవి శిష్యబృందం సంగీత విభావరి నిర్వహించి శ్రీరామదాసు కీర్తనలు, అన్నమయ్య కీర్తనలను ఆలపించారు. ఈ సందర్భంగా భద్రాచల రామదాసు విరచిత నవరత్న కీర్తనల గోష్టి గ ఆనం అత్యంత వైభవంగా జరిగాయి. ప్రతినెల శ్రీరాముని జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రం రోజు పట్టణంలోని ఒక దేవాలయంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకురాలు గట్టు మాధవి తెలిపారు. ఈ కార్య క్రమంలో సంగీత విద్యార్థులు పెండ్యాల శ్రీనిధి, యజ్ఞంభట్ల శ్రీముఖి, పాపట్ల వర్షిని, చిలప్పగారి అధితి, జంభోజు సిరి, చెన్నోజు అఖిల, గీట్ల శ్రీవిద్య, శ్రీనిత్య, కాయిత శ్రీహిత, శిరీష, హరికేశ్, తబలిస్టు జంభోజు రాజేశం, జిఎల్ఎన్‌రావు, గౌతమేశ్వర దేవాలయం చేర్మన్ రాజమౌళిగౌడ్, వీరాంజనేయ దేవాలయం చైర్మన్ భీముని గోపాల్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు మాచిడి మోహన్‌గౌడ్, మేముల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో ఘనంగా జికె జన్మదిన వేడుకలు

**- పలు ఆశ్రమాల్లో సేవా కార్యక్రమాలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ పిసిసి సభ్యులు, ఐఎన్‌టియుసి ఉభయ తెలుగు రాష్ట్రాల ఉపాధ్యక్షులు గుమ్మడి కుమారస్వామి (జికె) జన్మదిన వేడుకలు గోదావరిఖనిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ఆశ్రమాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. జికె జన్మదినం సందర్భంగా తిలక్‌నగర్ డౌన్‌లోని శ్రీ ధర్మ శాస్త్ర నిత్య అన్నదాన వేదికలో పట్టణ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు పంజా శ్రీనివాస్, వేదిక నిర్వహకులు కౌటం బాబు ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఐఎన్‌టియుసి నాయకులు గడ్డం శేఖర్ ఆధ్వర్యంలో అమ్మపరివార్ ఆశ్రమంలోని పిల్లలకు అన్నదానం చేపట్టారు. కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో మనో చైతన్య వికలాంగుల సమక్షంలో జికెకు గజమాల వేసి సన్మానించారు. వేడుకల్లో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, నాయకులు ఎం.రవికుమార్, సుతారి లక్ష్మణ్ బాబు, వంగ లక్ష్మీపతి గౌడ్, తిప్పారపు శ్రీనివాస్, యాకుబ్, ఎస్‌పి రాజయ్య గౌడ్, ఎండి.రహీం, పిఎస్.విజయ్‌కుమార్, పవన్, లింగమూర్తి, దాసరి విజయ్, వికాస్ కుమార్, రవి యాదవ్, సురేష్, ప్రదీప్, ముష్కె రవి, శ్యాం సుందర్, వంశీ, ప్రతాప్, రాజు, రాహుల్, ప్రశాంత్, రాజ్, వివిధ పార్టీల నాయకులు, మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, దీటి బాలరాజు, కారం వినయ్, కోట రవి, నర్సింగ రావు, కౌశిక హరి, మేకల సమ్మయ్య, ఖాజా మోయినోద్దీన్, అయోధ్య రవి, వడ్డెపల్లి రాంచందర్, అయోధ్య తిరుపతి, మోహిద్ సన్నీ, చెరుకు బుచ్చిరెడ్డి, కుంట సాయి తదితరులున్నారు.

## విజ్ఞాన విహార యాత్రలో గుల్లకోట విద్యార్థులు

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆదివారం విజ్ఞాన విహార యాత్రకు హైదరాబాద్ వెళ్లారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విహార యాత్రలో భాగంగా భాగ్యనగరంలోని ట్యాంక్ బండ్ నూతన సచివాలయం, చారిత్రాత్మక ప్రదేశములు చార్మినార్, గోల్కోండ, బిర్లా మందిర్, సలార్జింగ్ మ్యూజియం, నెహ్రూ జంతు ప్రదర్శన శాల ప్రదేశాలను విద్యార్థులను పరిచడం చేస్తూ అవగాహన కలిపించారు. దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలో పేరుగాంచిన వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన చార్మినార్, గోల్కోండ కోట వైభవాన్ని మ్యూజియం లోని వస్తు సంపద గురించి వాటి ప్రాముఖ్యత సంస్కృతి సంప్రదాయాల గురించి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఎస్ రమాదేవి, ఎం. శ్రీనివాస్, ఎన్ నరేష్‌కుమార్, బి. శ్రీలత, కె. కృష్ణారెడ్డి, ఎస్ ఎంపి చైర్మన్ జి. శిరీష పాల్గొన్నారు.

## రైతుల అకౌంట్లో వెంటనే డబ్బులు వేయండి

మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని నాగారం గ్రామపంచాయితీ పరిధిలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించిన రైతులందరికి వెంటనే వారి అకౌంట్లలో డబ్బులు వేయాలని గ్రామ సర్పంచ్ బూడిద మల్లేశ్ ఒకప్రకటనలో తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన 14,200క్వింటాళ్ల వరిధాన్యాన్ని విక్రయించగా ఇంకా దాదాపు 4000 క్వింటాళ్ల ధాన్యానికి సంబంధించిన డబ్బులు రైతుల అకౌంట్లలో పడలేదని ఆయన పేర్కొన్నారు. దీనితో రైతులు ఆందోళనకు గుగరవుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంభమై వరినాట్లు కూడ పూర్తి అయ్యాయని వీటి అవసరాల నిమిత్తం రైతులు అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. అప్పుల దారుల నుండి రైతులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారన్నారు. వెంటనే అదికారులు స్పందించిన రైతులకు రావల్సిన డబ్బులను వెంటనే అకౌంట్లో వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## జ్ఞాన సరస్వతిఆలయంలో ప్రత్యేక పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం ఉదయం అభిషేకం, హోమం పూజలను వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి శ్రీ బాష్యం నవ్యకుమార్‌లు నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు. మద్యాహ్నం ఆలయ ప్రాంగాణంలోఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పల్లకిసేవ ఉంజల్ సేవ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరైఅమ్మవారి కృపకు పాత్రుల అయినారు. అన్నదానానికి సహకరించిన దాతలకు ఆలయ కమిటి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ కేశనపల్లి గ్రామ శాఖ కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులుగా పెగడ కుమార్, ప్రధాన కార్యదర్శి బుర్ర రవి**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులుగా పెగడ కుమార్, ప్రధాన కార్యదర్శి బుర్ర రవి ఎన్నికయ్యారు. కేశనపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్యాని శివకుమార్ ఆధ్వర్యంలో ఎన్నిక చేపట్టారు. గ్రామ అధ్యక్షునిగా పెగడ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బుర్ర రవి, ఉపాధ్యక్షులు వైద్య రాజేందర్, కందుల సమ్మయ్య, కోశాధికారిగా సింగనవేన సమ్మయ్య, సంయుక్త కార్యదర్శిగా సాతిని లింగయ్య, బిసి సెల్ అధ్యక్షునిగా కశివొజ్జుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కోళ్ల మహేష్, ప్రధాన కార్యదర్శిగా కలవేన లింగయ్య, కిసాన్ సెల్ అధ్యక్షునిగా పాశం మొగిలి, ఉపాధ్యక్షులు పాల రవి, ప్రధాన కార్యదర్శిగా పప్పు కొమురయ్య, ప్రచార కార్యదర్శిగా తిప్పని శంకర్ గౌడ్, ఎన్ రెడ్డి జనార్ధన్‌ను ఎన్నుకున్నారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవేన సంపత్ ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షునిగా కల్లెపల్లి భాస్కర్, ఉపాధ్యక్షునిగా రామగళ్ల కుమార్, పెరిక అశోక్, ప్రధాన కార్యదర్శిగా క్రిష్ణ, మైనారిటీ సెల్ ఉపాధ్యక్షునిగా ఎండి. షరీఫ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్, వార్డు మెంబర్ గీట్ల జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు బక్కతట్ల కుమార్, తిప్పని మొగిలి, కలవేన రమేష్, సింగనమైన సదయ్య, పాంచాల క్రిష్ణమూర్తి, సాగర్ల మల్లేష్, కలవేన జనార్ధన్, తాత రాజయ్య, కందుల లింగయ్య, పి. దేవేందర్, కె. రంజిత్, గూట్ల రాజేశం, నర్సింహా రెడ్డి, బుర్ర క్రిష్ణ, కె. మధూకర్, పోసాని కొమురయ్య, యూత్ సభ్యులు బక్కతట్ల వినీత్, వినయ్, పెగడ రాజేందర్, సిహెచ్. సురేష్ తదితరులున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలి

**-- బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్**

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ నిరుద్యోగ భృతి రూ. 3016 వెంటనే చెల్లించాలని బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ లు మాట్లాడుతూ.... రానున్న రోజుల్లో భారతీయ జనతాపార్టీని ప్రతి బూత్ స్థాయికి తీసుకువెళ్ళి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి



తీసుకువెళ్ళడానికి ఫిబ్రవరి 10 నుంచి 25 వరకు స్వీట్ కార్నర్ మీటింగ్స్ నిర్వహించాలని పట్టణ కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు. అదే విధంగా పట్టణంలోని పలు వార్డులలో నెలకొన్న పలు సమస్యలపై చర్చించారు. మున్సిపల్ అవినీతి అక్రమాలపై ఉద్యమించాలని ప్రజల వద్దకి పోయి వారి సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కారం జరిగేలాగా చూడాలని అన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ నిరుద్యోగ భృతి రూ. 3016 వెంటనే అందించాలని పట్టణ కార్యవర్గ సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో దొంతు రాజ్ కుమార్, పల్లపు రవి, తిరుపతి, శ్రీనివాస్, ఇటుకుల స్వరూప, రాజేష్ ఠాకూర్, మోడం రాజు, రావుల శ్రీనివాస్, గిరవేణి విజేయేందర్, రాకేష్ ఠాగూర్, కైలాష్ కోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, ఎండి. రంజాన్, బూరుగుపల్లి రాము, సట్ల సునీల్, వసునూతి మల్లిఖార్జున్, కార్యదర్శి బూత్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో వైభవంగా అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి కళ్యాణం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని శివాలయం (బొమ్మలగుడి) లో అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి కళ్యాణం కన్నుల పండుగగా వైభవంగా నిర్వహించారు. ప్రతి మాఘ శుద్ధ త్రయోదశి మొదలుకుని బహుళ శుద్ధ తదియ వరకు ఆరో రోజుల పాటు స్వామివారి కళ్యాణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల శర్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కళ్యాణోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి కళ్యాణంలో వందలాది మంది భక్తులు పాల్గొనగా అంగరంగ వైభవంగా కళ్యాణ వేడుకలు జరిపించారు. అంతేకాకుండా ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి పెద్ద రథోత్సవం, మంగళవారం ఉదయం చిన్న రథం ఊరేగింపుగా జరుగుతుందని అదే రోజు మధ్యాహ్నం నాగవల్లి సాయంత్రం ధ్వజారోహణం అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సోమ, మంగళవారాల్లో జరగబోయే కార్యక్రమాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నపూర్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాలయం ట్రస్ట్ సభ్యులు కొండూరి దుర్గాప్రసాద్, కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# గ్రామాల అభివృద్ధి కేసీఆర్ లక్ష్యం

**-- ఎమ్మెల్యే రసమయి**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. మండలంలోని మొగిళిపాలెంలో శాలివాహన భవన నిర్మాణ పనులకు ఆదివారం ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రాష్ట్రంలో సిఎం కేసీఆర్ ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలతో గ్రామాలకు కొత్త శోభ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్, ఎంపిటిసి పాశం తిలక్, ప్రియా రెడ్డి, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పాశం అశోక్ రెడ్డి, వంతడుపుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మానాల లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ఘనంగా రథోత్సవం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం మానాలలోని నల్లగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి ఆల యంలో జాతర మహోత్సవం సందర్భంగా ఆదివారం రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామి ఉత్సావ మూర్తులకు ప్రత్యేక అలంకరణ జరిపి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం రథోత్సవాన్ని భక్తులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రథోత్సవానికి శ్రీ స్వామివారి దర్శనాన్ని నిమిత్తం మల్యాల మండలంతో పాటు పెగడపల్లి చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. అంతేకాకుండా భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి తమ మొక్కులు చెల్లించుకుని వన భోజనాలు చేశారు.

**-- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ....**

రథోత్సవం సందర్భంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారిని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ దర్శించుకున్నారు. ఆయనతో పాటు జడ్పిటిసి రామ్మోహన్ రావు సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, రాజారం, మ్యాదంపల్లి బిఆర్ఎస్ నాయకులు అశోక్, రవి వర్మ, మానాల సర్పంచ్ నల్లాల లక్ష్మి, బుచ్చన్న ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# పోరండ్ల రెడ్డి సంఘం అధ్యక్షుడిగా చింతల తిరుపతి రెడ్డి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల రెడ్డి సంఘం నూతన కమిటి ఎన్నిక జరగగా అధ్యక్షుడిగా చింతల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మల్లారెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా మల్లారెడ్డి, సలహాదారుగా రెడ్డి గోపాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, చింతల శశిధర్ రెడ్డి, పిన్నింటి జైపాల్ రెడ్డి, క్యాషియర్‌గా రావుల సందీప్ రెడ్డి, మోరపల్లి రాజిరెడ్డి, రెడ్డి తిరుపతి రెడ్డి, చింతల శశిధర్ రెడ్డిలను డైరెక్టర్లు ఎన్నుకున్నారు.

# మండలంలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న జడ్పి చైర్మన్

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండలంలో ఆదివారం జరిగిన పలు కార్యక్రమాల్లో జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొన్నారు. గుండారం గ్రామంలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సిరవేణి వేణు అనూషల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ పాల్గొన్నారు. మండల కేంద్రానికి చెందిన ఆకుతోట వరమ్మ ఇటీవల మరణించగా, కుటుంబాన్ని జడ్పి చైర్మన్ పరామర్శించారు. జూలపల్లి గ్రామానికి చెందిన సాగర్ల రాజయ్య, సాగర్ల రాజమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను జడ్పి చైర్మన్ పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో కమాన్‌పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, జూలపల్లి సర్పంచ్ బొల్లపల్లి శంకర్ గౌడ్, కమాన్‌పూర్ ఎంపిటిసి 1 కోలేటి చంద్రశేఖర్, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, గుండారం ఉప సర్పంచ్ రాచకొండ చంద్రమౌళి, పోలుదాసరి సాయికుమార్, నాయకులు ఇనగంటి జగదీశ్వర్ రావు, ఇనగంటి రామారావు,రాచకొండ రవి, గడప క్రిష్ణమూర్తి, పిడుగు అంజి, అబ్బిడి సంతోష్ రెడ్డి, ముప్పిడి బాలు, దండె రమేష్ ఠాగూర్, దండె కిషన్, గొడిశెల స్వామి, మేరుగు వెంకటేశ్వర్లు, బొంతల ఓదెలు, కందుల మధు, పిట్టల స్వామి, మల్యాల భాస్కర్, సాన సురేష్ తదితరులున్నారు.

# కెసిఆర్ పాలనలో లబ్ధి పొందుతున్న ప్రతీ కుటుంబం

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సిఎం కెసిఆర్ పాలనలో అమలు జరుగుతున్న పథకాల్లో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతీ కుటుంబం ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి పొందుతుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గడపగడపకు కెసిఆర్ సంక్షేమ ఫలాలు-ఇంటింటికి చందరన్న పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా రామగుండం ఎమ్మెల్యే శనివారం రాత్రి యైటింక్లయిన్‌కాలనీలోని అయ్యప్ప స్వామి ఆలయంలో నిద్రించారు. ఆదివారం రామగుండం కార్పొరేషన్ 15వ డివిజన్ యైటింక్లయిన్‌కాలనీ పరిధిలోని భాస్కర్‌రావు నగర్, తారకరామా నగర్, రాజీవ్‌నగర్ తదితర కాలనీలను సందర్శించారు. ఇంటింటికి వెళ్లి పలకరించారు. ఈ సందర్భంగా తమ ఏరియాకు వచ్చిన ఎమ్మెల్యేకు పలువురు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. మండే మార్కెట్ నిర్వహణ ప్రదేశాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిశీలించారు. పలువురు కాలనీవాసులు తాగునీటి సౌకర్యం విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. చాలా



కాలంగా నివసిస్తున్న తమ ఇండ్లకు పట్టాలు ఇప్పించాలని, పొందిన వారు ఇతరుల పేర్లపై బదిలీ చేసుకునే అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా సిఎం కెసిఆర్ తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాన్ని తీసుకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో, లబ్ధిదారుల స్పందనను, గత నాలుగేళ్ల కాలంలో తన సేవల పట్ల వారి అభిప్రాయాలను తెలుసుకోవడం కోసం, ఇంకా వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిశీలించడం కోసమే ఈ పాదయాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తన దృష్టికి వచ్చిన సమస్యలను కూడా త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు బదావత్ శంకర్ నాయక్, బాదె అంజలీ దేవి, శంకర్, తాళ్ల అమృతమ్మ రాజయ్య, బిఆర్ఎస్ నాయకులు అడ్డాల రామస్వామి, బొద్దు రవీందర్, విజయ చంద్రశేఖర్, కొంగర రవీందర్, మల్లికార్జున్, మేడి సదయ్య, టిబిజికెఎస్ నాయకులు ఐలి శ్రీనివాస్, వీరారెడ్డి, పాశం శ్రీనివాస్ యాదవ్, దాసరి బాలరాజ్, మున్సిపల్, సింగరేణి అధికారులు తదితరులున్నారు.

# ఆయిల్ పామ్ సాగు లాభదాయకం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆయిల్ పామ్ సాగు లాభదాయకమని, రోజు రోజుకు ఆయిల్ వాడకం పెరుగుతున్నందున రైతులు నిశ్చింతగా ఆయిల్ పామ్ సాగు చేసుకోవచ్చని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలోని తన సొంత వ్యవసాయ క్షేత్రంలో 14 ఎకరాలలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజూ వారీ అవసరాలకు ఆయిల్ ఎంతో ముఖ్యమైందని, భారత దేవానికి ఎక్కువగా మలేషియా నుంచి ఆయిల్ దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, ఆయిల్ వాడకం రోజు రోజుకు పెరుగుతుందే తప్పా తగ్గదని, రైతులు నిశ్చింతగా ఆయిల్ పామ్ సాగు చేసుకోవచ్చని, పంట పెట్టిన మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటలు వేసుకొని రైతులు ఆదాయం అర్జించవచ్చని, నాల్గవ సంవత్సరం నుంచి ఆయిల్ పామ్ దిగుబడి మొదలై, ఆరు, ఏడో సంవత్సరం నుంచి ఒక ఎకరంలో నికర లాభం లక్ష వరకు సంపాదించవచ్చని, అలాగే ప్రభుత్వం డ్రిప్‌పై సబ్సిడీని అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టిన రైతులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి



పి.జగన్మోహన్ రెడ్డి, జూలపల్లి ఎంపిపి కూసుకుంట్ల రమాదేవి, సర్పంచ్ మహాంకాళి తిరుపతి, వైస్ ఎంపిపి, ఎంపిటిసి, జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది చొక్కా రెడ్డి, పెద్దపల్లి డివిజన్ ఉద్యాన అధికారి ఎ.జ్యోతి, రామగుండం అధికారి శ్రీకాంత్, జూలపల్లి వ్యవసాయాధికారి టి.ప్రత్యూష, వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్, తిరుమల ఆయిల్ కంపెనీ సిఈవో కేసు కల్యాణ్కర్, ఫీల్డ్ ఆఫీసర్ మహేష్, ఇతర గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులున్నారు.

# దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తోన్న తెలంగాణ

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల నాయకత్వంలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్‌లో 20లక్షల రూపాయల పట్టణ ప్రగతి నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండం సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతోనే రామగుండం అభివృద్ధిలో కుంటు పడిందని అన్నారు. పట్టణాలను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్ ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నారని, వాటిని రామగుండంలో పారదర్శకంగా వినియోగిస్తూ అన్ని డివిజన్ల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. రామగుండం అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాను ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. అనంతరం 15వ డివిజన్‌లో విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమాల్లో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు బదావత్ శంకర్ నాయక్, బాదె అంజలీ దేవి, తాళ్ల రాజయ్య, టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, మేడి సదయ్య, పాశం శ్రీనివాస్ యాదవ్, గుడెల్లి రాంచందర్, పోగుల వీరారెడ్డి, దాసరి బాలరాజు,



పులి రాకేష్, రవి తదితరులున్నారు. అదే విధంగా పాలకుర్తిలో ఈ నెల 12 నుంచి 16 వరకు జరిగే చెన్న కేశవ స్వామి మహా కుంభాభిషేకం జాతర పోస్టర్‌ను 15వ డివిజన్‌లో ఎమ్మెల్యే ఆవిష్కరించి, కల్యాణోత్సవానికి 50వేల రూపాయలను విరాళంగా అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోతుగంటి బ్రహ్మం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వీసారపు రమేష్, ఆలయ కమిటీ సభ్యులు చిలగాని రాజేశం, మండల యువజన విభాగం అధ్యక్షులు మాదాసు అరవింద్, ఉపాధ్యక్షులు చిప్ప అనిల్, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు పెద్దపల్లి కల్కి తదితరులున్నారు.

# రైతన్నలను ఇబ్బందులు పెట్టవద్దు

**- స్పష్టమైన సమయానికి త్రీఫేస్ విద్యుత్ అందజేయాలి**
**- చట్టసభలు పవిత్ర దేవాలయాలు**
**- ప్రజలు మీ నోరు నొక్కేందుకు సిద్ధంగా ఉన్నారు.**
**- 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామన్న గవర్నర్ మాటలు సత్యదూరం**
**- వ్యవసాయానికి నిర్దిష్ట విద్యుత్ సరఫరా వేళలు ప్రకటించండి**
**- ఎసిడి చార్జీలు ఉపసంహరించుకున్న సిఎండికి కృతజ్ఞతలు**
**- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వం రైతన్నలను ఇబ్బందులు పెట్టకుండా చూడాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో చట్ట సభలు పవిత్ర దేవాలయాలు,వాస్తవాలను మాట్లాడాల్సిన సభల్లో సత్య దూరమైన మాటలు మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు.24 గంటలు కరెంట్ ఇస్తున్నామని,కరెంటు తీగలు పట్టుకుంటే తెలుస్తుందని మంత్రి కెటిఆర్ వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రిగా ఇదేనా మీ బాధ్యత అని నిలదీశారు.24 గంటలు ఎక్కడ సరఫరా చేస్తున్నారో సబ్ స్టేషన్ల వారీగా శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.విద్యుత్ అధికారుల డైరీ ఆవిష్కరణ సభలో సిఎండి ప్రభాకర్ రావు మాట్లాడుతూ 24 గంటలు సింగిల్ ఫేస్ ఇస్తున్నామని చెబితే వ్యవసాయానికి 24 గంటలు 3 ఫేజ్ విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పిన గవర్నర్ మాటలు సత్యదూరమని అన్నారు.శాసన మండలి సభ్యుల ప్రశ్నలకు చైర్మన్ అత్యుత్సాహంతో మంత్రిలాగా సమాధానాలు చెప్పడంపై విస్మయం వ్యక్తం చేశారు.ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ కేవలం రూ.2870 కోట్ల నష్టాల్లో ఉంటే,దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ రూ.7400 కోట్ల నష్టాల్లో ఉందన్నారు.ఏసిడి చార్జీలు ఎన్పీడిసిఎల్ లో మాత్రమే ఎలా వసూలు చేస్తారని,ఉత్తర తెలంగాణపై వివక్ష చూపుతున్నారని సిఎండి దృష్టికి తీసుకెళ్లామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.24 గంటల విద్యుత్ సరఫరాపై సిఎండితో మాట్లాడితే,విద్యుత్ కొనుగోలు చేయడంతో భారం పడుతుందని,అవసరమైనప్పుడు సరఫరా చేస్తామని,3 ఫేజ్ నియంత్రణ చేస్తున్నామని వివరించాలని చెప్పారు.ఫిబ్రవరిలో విద్యుత్ బిల్లుల నుండి ఎసిడి చార్జీలు తొలగించిన బిల్లులు జీవన్‌రెడ్డి విలేకరుల చూపెట్టారు.వాస్తవ దృక్పథంతో ఆలోచించి విద్యుత్ వేళలు ప్రకటించాలని,ఎసిడి చార్జీలు రద్దు చేయాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేపడితే ఎస్ఈ 13 గంటలు ఇస్తామని చెప్పినా ఆదివారం ఉదయం 11.15 గంటల వరకు విద్యుత్ ఇవ్వలేదని,ఏసిడి తన పరిధిలో లేదని చెప్పారని గుర్తు చేశారు.విద్యుత్ సరఫరా హామీ క్షేత్ర స్థాయిలో అమలు చేయడం లేదన్నారు.వ్యవసాయానికి నిర్దిష్ట వేళలు ప్రకటించి,ఆ మేరకు సరఫరా చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.వ్యవసాయానికి ఉదయం 8.00 గంటలు,రాత్రి 5.00 గంటలు మొత్తం కనీసం 13 గంటలలకు పైబడి విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని విలువలు కాపాడుకుంటూ,పాలన సాగించాలని ప్రభుత్వానికి హితవు పలికారు.కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నం,జగిత్యాల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి,జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు జున్ను రాజేంధర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్,పుప్పాల అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, గుండా మధు, పట్టణ మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నేహాల్, రాజేష్ ,మహిపాల్, విజయ్, రజనీకాంత్, కంచర్ల లక్ష్మణాచారి పాల్గొన్నారు.



# లలితా సహస్రనామ పఠనంతో అభీష్ట సిద్ధి

**- 108 శ్రీ చక్ర సహిత లలితమాత ఆలయ**
**- ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప**
**- పొలాస ఆలయంలో లలితమాతకు సహస్ర దీపాలంకరణ**
**- ఘనంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు**



**జగిత్యాల,ప్రభాతవార్త :** లలితా మాతా సహస్రనామ పఠనంతో అమ్మవారిని అర్చిస్తే అబీష్ట సిద్ధి కలుగుతుందని 108 శ్రీ చక్రసహిత లలితమాత ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య అన్నారు.ఆదివారం మాఘ పౌర్ణమి, లలితామాత ఉద్భవించిన రోజు సందర్బంగా జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ లలితామాత ఆలయంలో అమ్మవారి చిత్రపటానికి శ్రీ లలితామాత ఆలయంలో అమ్మవారి చిత్రపటానికి వివిధ రకాల పుష్పాలు,పండ్లతో అందంగా అలంకరించి స్వరూప ఆధ్వర్యంలో మహిళలు,భక్తులు అమ్మవారికి సహస్ర దీపాలంకరణ చేసి వేడుకలను ఘనంగా జరిపారు.అనంతరం సుహాసినిలు,భక్తి శ్రద్ధలతో లలితా సహస్రనామ పారాయణం,మణిద్వీప వర్ణన గావించారు.అలాగే జగిత్యాల మండలం అనంతరం గ్రామంలోని ఆలయంలో శ్రీ ప్రసన్న లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత,ఎమ్మెల్యే సంజయ్,ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి,సర్పంచ్ జంగ జలేంధర్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.జిల్లాలోని పలు ఆలయాల్లో స్వామి వారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా భక్తుల కోలాహాలం మధ్య వేద బ్రాహ్మణోత్తములు ఘనంగా జరిపించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురాణిపేటలో శ్రీలక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు గత రెండు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఉదయం ఉత్సవమూర్తులకు ఫల పంచామృత అభిషేకాలు,విశేష పూజలు జరిపారు.పూరానిపేట మాతలు సరిత,చిటికేస్వరపు శ్రీదేవి,భవాని,సామాజిక కార్యకర్త,తవుటు రాంచంద్రం,ఆవారి శివకేసరి బాబు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా లలితమాత పొలాస ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప మాట్లాడుతూ మాఘ పౌర్ణమి రోజున లలితమాత నిత్యం లలితా సహస్రనామ పారాయణం చేస్తూ అమ్మవారిని పూజిస్తే కార్యసిద్ధి కలుగుతుందని పేర్కొన్నారు.అలాగే ప్రాతఃస్మరామి లలితా వదనారవిందమంటూ ప్రారంభమయ్యే శ్రీలలితా పంచ రత్న స్తోత్ర పారాయణం కూడా విశేష ఫలప్రదమైందని స్వరూప అన్నారు. కార్యక్రమంలో పాంపట్టి నాగేంధర్,జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి, వంగల అమర్,చెల్లం సత్తయ్య,సుహాసినిలు పాంపట్టి సులోచన, పిప్పరి అనిత,కళ్యాణి,అశ్విని,లక్ష్మి,సుజాత,పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## యూట్యూబ్ కళాకారుల ఆధ్వర్యంలో

# గూగుల్ తల్లికి బోనాలు

**- బద్దిపోచమ్మకు బోనాలు సమర్పించిన కళాకారులు**
**- బోనాల ఉత్సవంలో పాల్గొన్న 400 మంది కళాకారులు**

**వేములవాడ, ప్రభాతవార్త :** యూట్యూబ్ కళాకారులు వేములవాడ శ్రీబద్దిపోచమ్మ అమ్మవారికి ఆదివారం బోనాలు సమర్పించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ ఫోక్ ఆధ్వర్యంలో దాదాపు 400 మంది కళాకారులు తెలంగాణ అమరవీరుల స్థూపం నుండి బద్దిపోచమ్మ ఆలయం వరకు ర్యాలీగా వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చారు. యూట్యూబ్ ఛానల్ ద్వారా కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్న సందర్భంగా గూగుల్ తల్లికి బోనాలు సమర్పించేందుకు జిల్లాలోని కళాకారులంతా వేములవాడ చేరుకొని డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేసుకుంటూ బద్దిపోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. కళాకారుల ఆటపాటలతో వేములవాడ రోడ్లన్నీ సందడిగా మారాయి.



# కేసీఆర్ సర్కార్ కిసాన్ సర్కార్ : ఎంపీపీ శరత్‌రావు

### - విద్యుత్‌శాఖ పనుల్లో దూకుడు పెంచిన సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
కిసాన్ సర్కార్ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎగువమానేరు జలకళ సంతరించుకోవడంతో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయ విస్తీర్ణం పెరిగి బోరు బావి మోటార్ల ద్వారా వ్యవసాయానికి విద్యుత్ వినియోగం పెరగడంతో మండలంలోని కొండాపూర్ గ్రామంలో రైతులకు బోరు, బావుల వద్ద లో ఓల్టేజీ సమస్య ఉందని సెస్ డైరెక్టర్ దృష్టికి రాగానే స్పందించి 100కేవీ ట్రాన్సా ఫ్పర్మర్‌ను ఏర్పాటు చేసి సెస్ డైరెక్టర్‌గా పనుల్లో దూకుడు పెంచి రైతులకు లో ఓల్టేజీ సమస్యను తీర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, మండల రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావులు హాజరు కాగా ఎంపీపీ శరత్‌రావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ కిసాన్ సర్కార్ అని రైతుల కోసం అహర్నిశలు పాటుపడుతుందని అందుకు ఉదాహరణ రైతుబంధు, ఉచిత విద్యుత్, రైతుబీమా, ఇలా అనేక రకాలుగా కేసీఆర్ సర్కార్ కిసాన్ సర్కార్ కాబట్టే రైతులకు అండగా ఉంటుందని రైతుబిడ్డగా రైతుల కష్టాలు తెలిసిన సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి విద్యుత్ విషయంలో రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు చూసుకుంటారని అందులో భాగంగానే రైతుల కోసం ట్రాన్స్‌ఫ్పర్మర్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ వై.లక్ష్మి, మాజీ సెస్ డైరెక్టర్లు విజయరామారావు, కొమ్ము బాలయ్య, సెస్ ఏఈ, విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ గోవిందరాజుల స్వామివారి కళ్యాణం

### - అశేషంగా తరలివచ్చిన భక్తజన సందోహం



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని అటవీ ప్రాంతంలో ప్రహ్లాద పర్వతంపై వెలసిన శ్రీ గోవిందరాజుల స్వామివారి కళ్యాణం ఆదివారం అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరిగింది. ప్రతి సంవత్సరం స్వామివారి కళ్యాణాన్ని పౌర్ణమి రోజున వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఆలయ నిర్మాణ దాత, శాశ్వత కమిటీ చైర్మన్ ఉప్పగంటి గోవిందరావు-శోభలత దంపతులు స్వామివారికి ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. స్వామివారిని పల్లకీలో ఊరేగించి కళ్యాణ మండపానికి తీసుకువచ్చి కళ్యాణతంతు నిర్వహించారు. చైర్మన్ గోవిందరావు దంపతులు కన్యా దానం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్-దివ్య దంపతులు కూడా స్వామి వారికి పుస్తెమట్టెలు సమర్పించారు. ప్రహ్లాద పర్వతంపై వెలసిన స్వామివారి కళ్యాణానికి గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు. ఈ కళ్యాణ వేడుకల్లో జడ్పీ చైర్‌పర్సన్ అరుణ రాఘవరెడ్డి, వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీటీసీ నాగం కుమార్, కథలాపూర్ జడ్పీటీసీ నాగం భూమయ్య, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, ఎంపిటిసిలు మాదాసు వేణు, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్లయ్య, నాయకులు ఏగోళం శ్రీనివాస్, లింగంపల్లి రాజం, అమరేందర్‌రెడ్డి, బొల్లిపెల్లి నాగయ్యగౌడ్, రామిడి సాయి, సురేంద్రరావు, నాగరాజు, ఏగోళం కిష్టస్వామి, బొల్లిపెల్లి చిరంజీవి, పృథ్వి, నాయకులు లోక బాపురెడ్డి, ఏనుగు మనోహర్‌రెడ్డి, చిలుక అంజిబాబు, బైరగోని రమేష్ తదితరులు పాల్గొన్నారు. కళ్యాణ వేడుకలకు గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. స్వామివారి కళ్యాణంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి కరపత్రాల ద్వారా తెలియజేయాలి

### - బీజేవైఎం రూరల్ మండల అధ్యక్షుడుగా జంగం వంశీ



**వేములవాడ, ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను కరపత్రాల ద్వారా ఇంటింటికి చేరవేయాలని వేములవాడ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి అన్నారు. వేములవాడ రూరల్ మండల కార్యవర్గ సమావేశాన్ని ప్రభారి మీసాల చంద్రయ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కుల తిరుపతి మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ సూచన మేరకు బూత్ కమిటీలను పటిష్టంగా తయారు చేయాలని అన్ని బూత్ కమిటీలను పూర్తి చేస్తూనే శక్తి కేంద్రాల వారీగా కార్నర్ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని ప్రభారి సూచన మేరకు 10వ తేదీన శక్తి కేంద్రాల ఇంచార్జిలతో కార్నర్ మీటింగ్ నిర్వహించాలన్నారు. అనంతరం బీజేవైఎం మండల అధ్యక్షులుగా నూకలమర్రి గ్రామానికి చెందిన జంగం వంశీని నియమిస్తున్నట్లు జక్కుల తిరుపతి తెలిపారు. అన్ని గ్రామాల్లో యువతను ఏకం చేసి బీజేవైఎం భారతీయ జనతా పార్టీకి వెన్నుముకలాగా పనిచేయాలని రాష్ట్ర అధ్యక్షుల సూచన మేరకు ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ పార్టీ కోసం కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జి మార్త సత్తయ్య, ఎంపీపీ బండ మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి చెట్టిపల్లి రవికిశోర్, వివిధ మోర్చాల అధ్యక్షులు బూత్ అధ్యక్షులు మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# సెస్ ప్రతినిధుల ఎన్నిక

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని గండిలచ్చపేట గ్రామంలో సెస్ ప్రతినిధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెస్ ప్రతినిధులుగా గ్రామానికి చెందిన బల్లెపు సిద్దన్న, కుక్కుల సుధాకర్‌లు నియామకమయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి లక్ష్మి, వైస్ ఎంపిపి జంగిటి అంజయ్య, ఉపసర్పంచ్ సామేందర్, బాబు, దేవుని రమేష్, బల్లెపు ప్రశాంత్, సెస్ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీమల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

### - విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నేతలు



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా శ్రీమల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండువగా అంగరంగ వైభవంగా జరిగింది. ఈవిగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వారిని వేద పండితులు ఆశీర్వదించారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు వచ్చిన అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రామలింగారెడ్డి, రూరల్ సీఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మధు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వేణుగోపాలరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ప్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, సర్పంచ్ అవినాష్‌రెడ్డి, ఎంపిటిసి రాము, సారంపల్లి సర్పంచ్ రమేష్, మాజీ ఎంపీటీసీ శ్యాగ దేవేందర్, రైతు సెల్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, రాజేశ్వరరావు, కందుకూరి రామగౌడ్, ఎల్లం యాదవ్, రామచంద్రం, జనార్దన్‌రెడ్డి, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

### - మండల అధ్యక్షుడు సురువు వెంకట్



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు సురువు వెంకట్ ఆధ్వర్యంలో బిజెపి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి గజబింకార్ చందు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో బిజెపి అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు కోల ఆంజనేయులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు కోడం భవిత, ప్రధాన కార్యదర్శి పద్మ, ఎస్సీ మోర్చా అధ్యక్షులు వంశీ, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు కాలిచరణ్, మండల ప్రధాన కార్యదర్శిలు సందవేణి రాజు యాదవ్, అమరగొండ రాజు, మండల ఉపాధ్యక్షులు జంగం కిషన్, బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ మంచికట్ల ప్రసాద్, రాధా వినయ్, హేమంత్‌రెడ్డి, రాధా వినయ్, సాయి, ప్రకాష్, చింటూ, రెడ్డి పర్శరాం, కిషన్, తిరుపతి, కుక్కల బాలయ్య, అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కోరారు. జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మార్చి 12న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవ సదస్సు పోస్టర్‌ను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం కెసిఆర్ వెంటనే ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశ పెట్టాలని కోరారు. రాష్ట్రం కోసం ఎన్నో తాగ్యాలు చేశామని అన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాల్లో 20శాతం వాటా కేటాయించాలని, ఉచిత బస్సు పాస్ సౌకర్యం,



ఆరోగ్య భద్రత కార్డు ఇవ్వాలని తదితర డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. మార్చి 12న జరిగే ఉద్యమకారుల సదస్సుకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రతీ ఉద్యమకారుడు ఈ సదస్సుకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కాకపోతే వచ్చే ఎన్నికల్లో ఉద్యమకారుల సత్తా ఎంటో ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి అయిలయ్య యాదవ్, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల గట్టయ్య, రాష్ట్ర కార్యదర్శి గుడిసె గట్టయ్య యాదవ్ నూనె రాజేష్, చంద్రకళ, ముష్కె ఈశ్వరమ్మ, సుధాకర్, నారాయాన రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## శాలివాహన కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండల శాలివాహన సంఘం కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యవర్గంను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వంగపల్లి పర్శ రాములు, ఉపాధ్యక్షులుగా ఇద్దగిరి రవి,గుమ్మడిదారి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి వంగపల్లి దేవరాజు,కోశాధికారిగా బిక్కునూరి భూమలింగం, ప్రచార కార్యదర్శి వంగపల్లి రామచంద్రం, ముఖ్య సలహాదారులుగా రాజయ్య, సభ్యులు శోభన్,బాబు, శ్రీనివాస్, నారాయణ, లింగం,రాములు, గోవర్ధన్, ముత్తయ్య, ప్రభాకర్,చంద్రయ్య,రవి,శ్రీనివాస్,రాములులను ఎన్ను కున్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

## సామూహిక వివాహ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా గోదావరిఖనిలోని కోదండ రామాలయంలో నిర్వహించనున్న సామూహిక వివాహ మహోత్సవంకు సంబంధించిన పోస్టర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ 15వ డివిజన్‌లో ఆదివారం ఆవిష్కరించారు. ఈ నెల 16నవిజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ సామూహిక వివాహాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వివాహం చేసుకోబోయే నిరుపేద జంటలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సామూహిక వివాహాలు చేసుకునే జంటలు ఫొటో, ఆధార్ కార్డుతో తమ పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9492650421, 9000966626 నెంబర్‌కు సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శంకర్ నాయక్, నాయకులు మేడి సదానందం, పాశం శ్రీనివాస్, కుమార్ నాయక్, విజయ తదితరులున్నారు.

## హాత్ సే హాత్ జోడో యాత్రను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 50, 31వ డివిజన్‌లలో నేటి నుంచి నిర్వహించే కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో యాత్రను జయప్రదం చేయాలని కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ పిలుపునిచ్చారు. నేటి నుంచి జరిగే ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొంటారని ఆయన తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

## నిజామాబాద్ సెస్‌గ్రామ ప్రతినిధుల ఎన్నిక

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిజామాబాద్ సెస్ గ్రామ ప్రతినిధులను ఏన్నుకున్నారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల్లో గ్రామ ప్రతినిధులుగా గుండా తిరుపతి గౌడ్, నోముల భాస్కర్‌రెడ్డిలను ఏన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని వినియోగ దారులకు ఎలాంటి కరెంట్ సమస్యలు తలెత్తకుండా కృషి చేస్తామని అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన వారికి తిరుపతిగౌడ్, భాస్కర్‌రెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ మల్లేశం, మెర్గు లక్ష్మన్, తాళ్లపల్లి ప్రభాకర్,నేనర్ల శ్రీనివాస్, నందగిరి నాగరాజు, నారాయణ, సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు,మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి

### జెడ్పిటిసి బి.సుధారాణి

వెల్గటూర్,ప్రభాతవార్త :



క్రీడలు శారీరక దృఢత్వంతో పటు మానసిక ఉల్లాసానికి తోడ్పడుతాయని వెల్గటూర్ జెడ్పిటిసి బి.సుధారాణి రామస్వామి అన్నారు.వెల్గటూర్ మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే ప్రిమియర్ లీగ్ క్రికెట్ పోటీలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,స్థానిక సర్పంచ్ మెరుగు మురళి గౌడ్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌ను వెల్గటూర్ మండల కేంద్రంలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఈ టోర్నిలో 80 జట్లు పాల్గొంటున్నాయన్నారు.క్రీడాకారులకు క్రీడలో గెలుపు ఓటములు సహజమని,ఓడిన వారు గెలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని ఆమె సూచించారు.విద్యార్థులకు చదువుతో పాటు మానసిక పునరుత్తేజానికి క్రీడలు దోహదం చేస్తాయని జెడ్పిటిసి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజక్కపెల్లి సర్పంచ్ బోగకుంటి రమేష్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లూరి రామచంద్రంగౌడ్,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్,పట్టణ అధ్యక్షుడు రంగు తిరుపతి,కనపర్తి సుధాకర్ రావు,పెద్దూరి భరత్‌కుమార్,బి.సంతోష్,ద్యావనపెల్లి రాజయ్య,మొకెనపల్లి బాబురాజు,కంపెల్లి సాయి,శేఖర్,నరేష్,మల్లేషం,సుమన్, పాల్గొన్నారు.




## సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక సదస్సు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 12న కొత్తగూడెం రుద్రంపూర్ సిఇఆర్ క్లబ్‌లో సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక సదస్సు నిర్వహించడం జరుగుతుందని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. యూనియన్ నాయకులు, సింగరేణి పర్మినెంట్ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో ఈ సదస్సుకు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## సంత్ గురు రవిదాస్ 646వ జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిజెపి దళిత మోర్చ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు దబ్బెట కమలాకర్ ఆధ్వర్యంలో సంత్ గురు రవి దాస్ 646వ జయంతిని గోదావరిఖని శివాజీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, పార్టీ జాతీయ కౌన్సెల్ సభ్యుడు వడ్డెపల్లి రాంచంద్ర హాజరై సంత్ గురు రవి దాస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య అరుణ్ కుమార్, దళిత మోర్చ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి బీమా సుధీర్, ఉపాధ్యక్షులు కాపరపు రాజలింగు, సీతకారి చంద్రశేఖర్, కోశాధికారి తూముల వెంకటేశ్వర్ రావు, నాయకులు రాచకొండ కోటేశ్వర్లు, సురేందర్, మంచికట్ల బిక్షపతి, సాగి కిషన్ రావు, మల్యాపూర్ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ కుమార్, మండల అధ్యక్షులు డేవిడ్ రాజు, చల్ల శ్రీనివాస్, ఇందారం సతీష్, కాంపల్లి రవి, అడ్వకేట్ సురేష్, అజీ ముద్దీన్ తదితరులున్నారు.

## సింగరేణి నూతన డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి నూతన డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ జి.వెంకటేశ్వర్ రెడ్డిని ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం సుందిల్ల గ్రామంలోని శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా టెంపుల్ కమిటీ సభ్యులు నూతన డైరెక్టర్లు ఎన్‌వికె.శ్రీనివాస్, జి.వెంకటేశ్వర్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి రాయలింగు, చంద్రమౌళి, వీరారెడ్డి తదితరులున్నారు.

# జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు

**-అలుపెరుగని సేవకుడు బలరాం జాదవ్**
**-రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉంటారని పలు గ్రామాల్లో వారి అభిమానం**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



అలుపెరుగని సేవకుడు... నేటి యువతరానికి ఆదర్శమూర్తి... వృత్తిపరంగా ఉపాధ్యాయుడు కానీ సేవలో కరుణామూర్తి ఎవరో కాదు బోథ్ నియోజకవర్గంలో ప్రతిరోజు వినిపించే పేరు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్. ఈరోజు ఈయన జన్మదినాన్ని పురస్కరించుకొని పలు గ్రామాలలో యువకులు పలు సేవ కార్యక్రమాలు ఘనంగా నిర్వ హిస్తు న్నారు. నియోజకవర్గంలో ఎక్కడ కష్టముంటే అక్కడ ముందంజలో ఉంటూ యువకుడి దశలో ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘు కార్యాచరణలో ప్రతి రోజు ఉంటూ ఆర్ఎస్ఎస్ భావ జాలావు వెంట పెట్టుకొని హిందూ దేవుళ్లను హిందూ పండుగలను గౌరవిస్తూ చురుకుగా పండగా కార్యక్రమాలలో పాల్గొంటారు. కొంత మంది నాయకులు పదవుల కోసం చేస్తారు. ఏదైనా ఒక ఆశ ఉంటే తప్ప సేవ చేయని రోజులలో ఏమి ఆశించకుండా సేవ చేయడమే దేవుడు ఆశీస్సులతో ముందుకు సాగు తున్న బలరాం జాదవ్ పలువురు యువకులు ఆదర్శంగా తీసుకుంటున్నారు. ప్రజలకు సేవ చేసి సేవమూర్తి అయ్యారు. లాభాల కోసం కాకుండా నియోజకవర్గంలో ఎక్కడైనా నిరుపేద కుటుంబం కష్టాలలో ఉందంటే వారికి తోడుగా ఉంటూ వారికి తోటినంత ఆర్థిక సహాయాన్ని అందిస్తూ కరుణామూర్తిగా అయ్యారు. కరోనా సమయంలో వలస కూలీల కోసం నిరుపేద కుటుంబాల కోసం



వృద్ధాశ్రమాలలో పలుచోట్లలో ఆయన పేరుతో అన్నదాన కార్యక్ర మాలు చేస్తూ ఎంతో మంది కడుపులు నింపి వారి మనసులో దేవుడుస్థానాని సంపా దించుకున్నారు. అన్ని దానాల కన్నా రక్తదానం గొప్ప అని అంటారు. ప్రతి సంవత్సరం ఆయన పుట్టిన రోజు పురస్క రించుకొని ఆయన యువ సైన్యం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఇంకా గతేడాది 300 మందికిపైగా రక్తదానం చేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడుకోవడానికి ఉపయోగపడ్డాయి.ఈ రోజు కూడా ఆయన పుట్టిన రోజును పురస్కరించుకొని ఇచ్చోడ విఠల్‌రెడ్డి గార్డెన్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నారు. సేవలో గొప్పోడు బలరాం జాదవ్ ఏ కాదు వాళ్ల తండ్రి నారాయణపూర్ జాదవ్ గ్రామానికి సర్పంచ్ బలరాం జాదవ్ సతీమణి సుజాత జాదవ్ వారికిడి గ్రామం ఎంపీటీసీగా బీజేపీ మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ ఆదిలా బాద్‌లో పని చేస్తున్నారు. కుటుంబం మొత్తం ప్రజాసేవలోనే ఉంటూ ప్రజలందరూ వాళ్ల కుటుంబంగా భావించి కష్టమున్న చోట మా కుటుంబం ఉంటుందన్న నమ్మకాన్ని నియోజకవర్గ ప్రజలలో అక్కడక్కడ వినిపిస్తుంది. ఏబీవీపీలో జిల్లాలో గుర్తించదగ్గ లీడర్‌గా ఎదిగి హాస్టల్ సంక్షేమ అధికారిగా పని చేసి ఆల్ ఇండియా 2020 ప్రోగ్రాం అధికారిగా కొంతకాలం పనిచేసి 2012లో గౌట్ జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తూ ఆదిలాబాద్ జిల్లా లెక్చరర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు అందు కున్నారు. అంతేకాదు అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా జిల్లాకు పని చేశారు. ప్రతి పనిలో మెరుగైన పనితీరును నిర్వర్తిస్తూ ఆయన వృత్తినే దైవంగా మార్చుకొని ముందుకు సాగుతూ ఈరోజు ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవులు అందుకొని ఒక పక్కన విద్యార్థులకు విద్యను బోధిస్తూ మరో పక్కన ఆయన జన్మించిన నియోజకవర్గ ప్రజలకు ఏమైనా చేయాలని భావనతో సేవలందిస్తూ బీజేపీ పార్టీ సిద్ధాంతాలను అంతర్గతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వం ఏ పథకాలు ఏ సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఆయన నియోజక వర్గ ప్రజలు ముందుకు తీసుకెళ్తున్నారు. ఆయనను అభిమానించే యువ సైన్యం ఆయన నమ్ము కున్న ప్రజలు ఆయనను ఎమ్మెల్యేగా చూడాలని వలు గ్రామాలలో ఆయన అభిమానులు భావిస్తున్నారు.

## దేశాయిపల్లిలో వైభవంగా గ్రామ దేవతల ప్రతిష్ట

**-- హాజరైనా ఎమ్మెల్సీ**

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామంలో గ్రామస్తుల విరాళాలతో మూడవ రోజైనా ఆదివారం గ్రామ దైవతలైన భూ లక్ష్మి - మా లక్ష్మి , బొడ్రాయి, దుర్గమ్మ, పోచమ్మల విగ్రహ ప్రతిష్ఠ వేదమంత్రోచ్ఛరణాల మధ్య వైభవంగా జరిగింది. దీనికి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి రాగా ఎంపిపి రేణుక తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేసి ఆయన లక్షా విరాళం అందించారు. అనంతరం మాట్లాడుతూ... గ్రామస్థులకిచ్చిన హామీ ప్రకారం హాజరయ్యారని తెలుపడంతో మరిన్ని గ్రామ దేవతలకు నిధులు కావాలని కోరగా, ఐదు లక్షల నిధులు మంజూరు చేస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ ప్రతిష్ట పండుగా సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కమలాకర్, వార్డు సభ్యులు జిల్లా రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులు కొండాల్ రెడ్డి, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ కొండాల్ రెడ్డి, కోండాల్ రెడ్డి, గోవింద రెడ్డి, సాంబశివ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణంలో ఆదివారం కీర్తిశేషులు అల్లంకి భూమయ్య సుశీలల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనుహ్యస్పందన వచ్చింది. 168 మందికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సింగిరెడ్డి, ఎల్లవ్వ,రాజేశ్వర్‌రెడ్డి,శ్రీ మల్లికార్జున స్వామి,దేవస్థానం చైర్మన్ గుర్రం మల్లారెడ్డి లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసమే గ్రామ దేవతల ప్రతిష్ట

**-- లక్షా విరాళం అందించిన ఎమ్మెల్యే ఈటల**

వీణవంక, ప్రభాత వార్త:



గ్రామ ప్రజల సంక్షేమం కోసమే గ్రామ దేవతల ప్రతిష్ఠ నిర్వహించుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. గ్రామ దేవతలైన భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి, పోచమ్మ తల్లి, దుర్గమ్మ తల్లి ప్రతి మహోత్సవం ఆదివారం జరిగింది. దీనికి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రాగా గ్రామ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్ రెడ్డి, గోవిందా రెడ్డి, అశోక్ రెడ్డిలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేసి లక్షా వెయ్యి నూట పదహారు విరాళం అందించారు. ఈ గ్రామ ప్రజలు దేవతల ప్రతిష్టతో సుబిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరారు. నన్ను ఈ గ్రామ పెద్ద ఎత్తున స్వాగతం పలికినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దీనికి రెడ్డి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్ల కొండాల్ రెడ్డి ఎమ్మెల్యే ఈటల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి తో పాటు వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**-- విగ్రహ ప్రతిష్టకు హాజరై జడ్పీ చైర్మన్....**



వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన గ్రామ దేవతల ప్రతిష్టకు జడ్పి చైర్మన్ కనుమల్ల విజయ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

ఆదిలాబాద్ వార్త

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నస్పూర్, ప్రభాతవార్త:

శ్రీ శారద శిశు మందిర్ పాఠశాల 1994-95 పదవ తరగతి బ్యాచ్



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ సమ్మేళనంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ రెడ్డిని స్మరించుకుంటూ నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు వారి గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, లక్ష్మణ్, విజయ, సమ్మిరెడ్డి విద్యార్థులు కూసి తిరుపతి, సంజీవ్, ఉదయ్, రాజ్యలక్ష్మి, మాధవిలతో పాటు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక

నస్పూర్, ప్రభాతవార్త

శ్రీరాంపూర్ ఏరియా ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ నూతన కమిటీని



ఆదివారం ఎన్నుకున్నారు. ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంగోని రాజమౌళి గౌడ్ ఆధ్వర్యంలో కొత్త కమిటీని ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా సదానందం, సెక్రటరీగా యుగంధర్, ఉపాధ్య క్షులుగా అనిల్ కుమార్‌లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ కొత్త కమిటీ సభ్యులు అందరికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ, రామన్న, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## దప్పు కళాకారులకు డబ్బులు పంపిణీ చేసిన సర్పంచ్ శ్వేత


ఎలిగేడు,ప్రభాతవార్త :



శివపల్లి గ్రామంలో తెలంగాణ ఉద్యమంలో దప్పు కళాకారుల పాత్ర మరువలేనిదని సర్పంచి దుగ్యాల శ్వేత సంతోష్‌రావులు అన్నారు. ఆదివారం శివపల్లిలో దప్పు కళాకారులకు దప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి శ్వేత మాట్లాడుతూ దప్పు కళాకారులు తమ ఆటపాటలతో సమాజాన్ని చైతన్యవంతం చేస్తారని అన్నారు. దప్పు కళాకారులను చిన్నచూపు చూడకుండా కళకు గౌరవం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో దప్పు కళాకారులు పాల్గొన్నారు.

# సోన్‌లో సంత్ రవిదాస్ జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలో ఆదివారం రోజు సంత్ రవిదాస్ జయంతి వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్ మాట్లాడుతూ సంత్‌రవిదాస్ కాశీవద్ద సిర్ గోవర్ధనపురం అనే గ్రామంలో మాఘపూర్ణిమ రోజున చర్మకార కుటుంబంలో జన్మించారని, ఆయన ఆధ్యాత్మిక సన్యాసిగా, అంటరాని వారికోసం ఉద్యమాన్ని నడిపారన్నారు. వారి సాంఘీక విముక్తికోసం కృషిచేశారని, ఆధ్యాత్మిక కవిగా కాకుండా సామాజిక భావాలను వృద్ధి చేశాడని తెలిపారు. మానసిక బానిసత్వాన్ని శారీరక బానిసత్వాన్ని, కుల బానిసత్వాన్ని వ్యతిరేకించాడన్నారు. కులరహిత సమాజం కోసం పాటుపడిన వ్యక్తి, గొప్ప మేధావి అని, ఆయన అడుగుజాడల్లో యువత నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మేక ప్రేమ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మేకల అశోక్, ఎస్టీమోర్చా మండల అధ్యక్షులు సుంకరి ముత్యం, సోషల్ మీడియా కన్వీనర్ ప్రవీణ్, మండల సీనియర్ నాయకులు ముత్కపల్లి నరేష్ తదితరులు ఉన్నారు.

## దీక్ష జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్ హంగామా

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని దీక్ష జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఆదివారం రోజు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులు తమ జీవితంలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, తల్లితండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా కష్టపడి చదివి లక్ష్యంవైపు అడుగులు వేయాలన్నారు. ప్రతీ ఒక్కరు దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్, ప్రవీణ్ పాటిల్ రాజు, రత్నమాల, రాజేష్, శ్రీధర్, శ్రీనివాస్, యోగేష్, శివ, సాయిరాజ్, శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీర్లపల్లి మూల మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందాడు. ఎస్ఐ



శ్యాంపటేల్ తెలిపిన వివరాల ప్రకారం గోదావరిఖని విద్యానగర్‌లో నివాసముండే దాట్ల అరవింద్ (26) తన ద్విచక్ర వాహనం టిఎస్ 02యుఎ 8356పై యైటింక్లయిన్‌కాలనీ నుంచి గోదావరిఖనికి వెళ్తుండగా, వీర్లపల్లి మూలమలుపు వద్ద గోదావరిఖని నుంచి యైటింక్లయిన్‌కాలనీకి వస్తున్న ఆర్టీసీ అద్దె బస్సు టిఎస్ 02 యుఎ 9885 ఢీకొనడంతో అరవింద్ తలకు, ఛాతిలో తీవ్రంగా గాయాలు అవ్వడంతో అక్కడిక్కకడే మృతి చెందాడని తెలిపారు. మృతుని స్వగ్రామం ఎల్కతుర్తి మండలం పెంచికల్‌పేట గ్రామమని తెలిపారు. గోదావరిఖనిలో నివాసముంటూ సింగరేణిలో అప్రెంటిస్‌షిప్ చేస్తున్నాడని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు, మృతదేహాన్ని పోస్టు మార్టం కోసం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## నాందేడ్ సభ సక్సెస్

### - సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు: మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్, ప్రభాతవార్త :



అందరి సమిష్టికృషితో నాందేడ్ గురుగోవింద్ సింగ్ మైదానంలో ఆదివారం నిర్వహించిన సిఎం కేసీఆర్ సభ విజయవంతమైందని రాష్ట్ర అటవీ,పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మహారాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు, మన రాష్ట్ర నాయకులు, గులాభి శ్రేణులు సభ సక్సెస్‌కు భాగా కష్టపడి పనిచేశారని ఒక ప్రకటనలో తెలిపారు. తొలిసారిగా తెలంగాణ వెలుపల జరిగిన బీఆర్ఎస్ సభ కోసం నాందేడ్‌కు వచ్చిన రైతు సంక్షేమ సారథి, రైతుపక్షపాతి, బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్‌ను చూడడానికి ఎంతోమంది రైతులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారన్నారు. సీఎం కేసీఆర్ పట్ల అభిమానాన్ని చాటిన బీఆర్ఎస్ మహారాష్ట్ర ప్రజాప్రతినిధులు, ప్రజలు, రైతులు, వృద్ధులు, మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సభ విజయవంతం కావడంతో పార్టీశ్రేణుల్లో నూతనోత్సాహం నింపిందని తెలిపారు. జాతీయస్థాయిలో బీఆర్ఎస్‌కు అనూహ్య స్పందన వస్తుందనడానికి ఈ సభ నిదర్శనం అన్నారు. సభను విజయవంతం చేయడానికి సహకరించిన నాందేడ్ పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి

### - సర్పంచ్ గొల్లె కావేరి భూమేష్

ఎలిగేడు,ప్రభాతవార్త :



క్రీడాకారులు ఆటల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని దూళికట్ట ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గొల్లె కావేరి భూమేష్‌లు అన్నారు. ఆదివారం దూళికట్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆటల పోటీలను ప్రారంభించి, క్రీడాకారులకు టీ షర్టులను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధూళికట్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలకు క్రీడాకారులు సహకరించాలని కోరారు. విజయం సాధించిన జట్టుకు ప్రైజ్ మనీతో పాటు కప్ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## ప్రయాణీకులను గౌరవించండి

### ఆర్.ఎం. కె.జానీరెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆర్టీసీ హైర్‌బస్



డ్రైవర్ల శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ కె.జానీరెడ్డి హాజరై మాట్లాడారు. ప్రయాణీకుడు మనపై ఆధారపడి లేదని, ప్రయాణికునిపై మనమే ఆధారపడి ఉన్నామని, అందుకే ప్రయాణికున్ని మనం గౌరవించాలని అన్నారు. చెయ్యి ఎత్తినచోట బస్సును ఆపాలని, కోరినచోట దింపాలని ఆయన డ్రైవర్లకు సూచించారు. ప్రయాణీకులు తరచూ మన బస్సుల్లోనే ప్రయాణించేటట్లు మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, కండక్టర్, డ్రైవర్ కలిసి బస్సుకు ఆదాయం తెచ్చిపెట్టాలని ఆయన కోరారు. కండక్టర్ బెల్ కొట్టగానే రోడ్డు మధ్యలో బస్సును ఆపకుండా విధిగా ఎడమవైపున బస్సును ఆపాలని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో డ్యూటీ చేయాలని, మధ్యం సేవించి డ్యూటీకి రావద్దని ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని ఆయన కోరారు. చిరాకుతో డ్యూటీ చేయవద్దని, చిరునవ్వుతో డ్యూటీ చేయాలని, మంచి రెస్ట్ తీసుకుని డ్యూటీకి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎన్.సాయన్న, అసిస్టెంట్ మేనేజర్లు ఐ.రాజశేఖర్, శ్రీకర్, హైర్‌బస్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీమండల కమిటి నియామకం

రామడుగు ప్రభాతవార్త:

మండల బహుజన్ సమాజ్ పార్టీ మండల కమిటీ నియమించినట్లు చొప్పదండి అసెంబ్లి అద్యక్షులు మంకాళి తిరుపతి మండల అద్యక్షురాలు బూత్కూరి కాంత ఒక ప్రకటనలోతెలిపారు. మండల ఉపాధ్యాక్షులు బాణాలరవి, ప్రధాన కార్యదర్శిగా కొంకటిశ్యామ్‌కుమార్, కార్యదర్శిగా నూనె సత్యం, కోశాధికారిగా జువ్వాజి దేవేందర్‌ను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు.

## గాంధీ భవన్ బయలుదేరిన నాయకులు

పెగడపల్లి - ప్రభాతవార్త :



ధర్మపురి నియోజకవర్గం పరిధి నుండి నాయకులు గజ్జెల స్వామి అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం హైదరబాద్ గాంధీ భవన్ తరళివెళ్లారు. టిఆర్ఎస్ పార్టీ నుండి నందగిరి ఉప సర్పంచ్ గోపు ఆశోక్ రెడ్డి, వార్డు సభ్యులు గర్వంధ సతీష్, గుర్రం వెంకటేష్, తౌటు లావణ్య గంగాధర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తరళి వెళ్లిన వారిలో బతికపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభరాణి, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు సింగసాని స్వామి, పత్తిపాక ఎంపిటిసీ బద్దం అజేయ్‌పాల్ రెడ్డి, ధర్మారం మాజీ ఎంపీపీ నార ప్రభాకర్, పెగడపల్లి మాజీ వైస్ ఎంపీపీ గంద్ర వెంకట్‌రావు, సింగల్‌విండొ డైరెక్టర్ సత్యనారయణ రెడ్డి, నాయకులు రాజేంధర్ రెడ్డి, సంతోష్, ఐతరవేని కొమురయ్య, మహేంధర్ తదితరులు వెళ్లారు.

# మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి

జైనూర్,ప్రభాతవార్త : సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్వహించనున్న మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జడ్పిచైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. ఆదివారం ఈ మేరకు మార్కెట్ యార్డులో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. జన్మదిన సందర్భంగా కోవలక్ష్మి ఫౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా వైద్య శిబిరంలో గైనకాలజిస్ట్, డెంటిస్ట్, పెడియట్రిషియన్ ఇలా 12 మంది ప్రత్యేక వైద్య నిపుణ/లు హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, జిల్లా జడ్పి కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబుతాలిబ్, ఎంపిపి కుమ్ర తిరుమల సహకార సంఘం చైర్మన్ కొడప హన్నుపటేల్, ఎంపిటిసి భగవంత్‌రావు, సర్పంచ్‌లు పార్వతి లక్ష్మణ్, మడావిభీంరావు, రాహుల్, శ్యామ్‌రావు, సీనియర్ నాయకులు మెస్రం అంబాజిరావు, జాడి రవీందర్, అజ్జులాల, అహ్మద్‌ఖాన్, సుమాదాన్, సతీష్, గెడాం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## యువతకు ప్రోత్సాహాన్ని ఇస్తున్న ఎస్ఐ విజయ్‌కుమార్


పెంచికల్‌పేట్,ప్రభాతవార్త :



పెంచికల్‌పేట్ మండలంలోని బొంబాయిగూడ గ్రామ పంచాయతీలోని మొట్లగూడ గ్రామంలో క్రీడాకారులకు వాలీబాల్ కిట్‌ను ఎస్ఐ విజయ్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల వల్ల మానసిన ఉల్లాసాన్ని సారీరక దృడత్వం అవుతందని యువతకు వ్యసనాలను దూరం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామగిరి అశోక్, తోరె బాపురావు, చంద్రు ముత్తయ్య, ప్రభాకర్, యువకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ బహుమతులను అందజేసిన దుబ్బాక

నల్లగొండ అర్బన్,5ఫిబ్రవరి,ప్రభాతవార్త:



నల్లగొండ పట్టణంలోని ఎన్‌జి కళాశాలలో గత 9రోజులనుండి అంబేద్కర్ యువజన సంఘం ఏర్పుల శ్రవణ్ ఆధ్వర్యంలో ఉమ్మడినల్లగొండ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా టోర్నమెంట్ విజేతలకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబ్బాక నర్సింహారెడ్డి బహుమతులను అందజేశారు.ప్రథమ బహుమతి 40వేల రూపాయలు, రెండవ బహుమతిగా 20వేల రూపాయలు,షీల్డ్‌ను ఆయన ఆందజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి పున్న కైలాష్‌నేత,కాంగ్రెస్ పార్టీ నాయకులు పనస శంకర్‌గౌడ్, పిన్నపురెడ్డి జాన్‌రెడ్డి, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, చర్లపల్లి గౌతమ్,శివ,పాశం సంజీవరెడ్డి, కైలాష్‌పతి, పుట్ట చంద్రశేఖర్,ఆవుల పవన్,సుంకిరెడ్డి నరేష్‌రెడ్డి, అంబేద్కర్ ,యువజన సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తో అభివృద్ధి సాధ్యం

దేవరకొండ,5ఫిబ్రవరి,ప్రభాతవార్త: బిఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామానికి చెందిన పలువురు ఆదివారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఈ మాజి కృష్ణ,కుంభం నరేష్ జవహర్‌లాల్,పిల్లి రాములు, గోవర్ధన్, భగవంతు, నాను, నిరంజన్ నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్ కిట్ల పంపిణి

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలోని సలుగుపల్లి గ్రామంలో ఆదివారం ఎస్ఐ వెంకటేష్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా యువకులు క్రీడల్లో రాణించి శారీరక దృడత్వంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుర్సింగ ఓం ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దుర్గగౌడ్, పర్ష శంకర్, ఏనుక శ్రీహరి, యువకులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మకు పూజలు

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



సమస్క సారలమ్మ వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పెద్ద వాగు సమీపంలో వెలిసిన సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు భక్తులకు వసతులు కల్పించారు.

## రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బిల్యా నాయక్

దేవరకొండ,5ఫిబ్రవరి,ప్రభాతవార్త:



టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి హాత్‌సే హాత్ జోడో పాద యాత్ర చేపట్ట నున్న సందర్భంగా ఆదివారం హైద్రాబాద్‌లో టిపిసిసి సభ్యులు,దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి బిల్యానాయక్‌ను ఆప్యాయంగా పలకరించారు.బిల్యానాయక్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ భాతర్ జోడో యాత్ర స్ఫూర్తితోనే రేవంత్‌రెడ్డి యాత్ర చేపడుతున్నారని,ప్రజా సమస్యలు తెలుసుకునిపేద ప్రజలకు భవిష్యత్తు భరోసా ఇచ్చేదే హాత్‌సే హాత్ జోడో పాద యాత్ర అని పేర్కొన్నారు. ఈయాత్రలో అన్ని రంగాల ప్రజలు పాల్గొని సంఘీభావం తెలపాలని బిల్యానాయక్ పిలుపునిచ్చారు.

## ఓల్డ్ బ్యాచ్ విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కావాలని

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి ఓల్డ్ బ్యాచ్ విద్యార్థులకు ఈనెల 4వ తేదీ నుండి ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (సైన్స్)లో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించబడున్నాయని పరీక్ష ఫీజు చెల్లించిన విద్యార్థులు హాజరు కావాలని ఎస్‌కేఈ డిగ్రీ కళాశాల కోఆర్డినేటర్ తూడురు దత్తాత్రేయ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017,2018,2019,2020,2021 సైన్స్ విద్యార్థులకు డిగ్రీ మొదటి సెమిస్టర్-2, డిగ్రీ రెండో సంవత్సరం సెమిస్టర్-4 బీఎస్సి ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతున్నందున ఫీజు చెల్లించిన విద్యార్థులు గమనించి ప్రాక్టిక్ పరీక్షలకు తప్పక హాజరు కావాలని సూచించారు. ఇతర వివరాలకు 9866398678, 9494314314 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## రేపు అభయాంజనేయ స్వామి విగ్రహ 12వ వార్షికోత్సవం

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త : ఆసిఫాబాద్ పట్టణ క్షేత్ర పాలకుడిగా విరాజిల్లుతున్న కేస్లాపూర్ అభయాంజనేయ స్వామి భారీ విగ్రహ 12వ వార్షిఖోత్సవం మంగళవారం భక్తజనుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా ఉదయం 8 గంటలకు కలశ, గణపతి పూజ, పుణ్యాహవచనం, రుద్రాభిషేకంతో ప్రత్యేక పూజలను వేదపండితుల ఆధ్వర్యంలో జరుపబడుతుదన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదానం నిర్వహించబడుతుందని తెలిపారు. భక్తులు ఈ వార్షికోత్సవ పూజల్లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగరలని కోరారు.

## తాత్కాలిక రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం


బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలోని సలుగుపల్లి చౌరస్తా నుండి పెంచికల్‌పేట చౌరస్తా వరకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయం కావడంతో ఆదివారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాత్కాలిక మరమ్మత్తు పనులను ప్రారంభించారు. మరో 15 రోజుల్లో ఎమ్మెల్యే సలుగుపల్లి నుండి పెంచికల్‌పేట వరకు వెళ్లే ప్రధాన రహదారి పనులు ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సిడాం సకారాం, కోఆప్షన్ సభ్యులు బషరత్ ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ ఓం ప్రకాష్, ఎంపిటిసి గురజాల వెంకన్న, నాయకులు బోర్కుట్ తులసిరాం, ఈగ లక్ష్మి నారాయణ, నారాయణ, పెంటన్న, పర్ష శంకర్, శ్రీహరి,కేస్ నాయక్, బావసింగ్, అనిల్, మల్లయ్య పాల్గొన్నారు.

## చిన్నారికి ఎమ్మెల్యే ఆశీర్వాదం

కేతేపల్లి,5ఫిబ్రవరి,ప్రభాతవార్త:



కేతేపల్లిలోని జ్యోతి ఫంక్షన్‌హాల్‌లో కొత్తపేట గ్రామానికి చెందిన ఎలిజాల రవి కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించారు.

# ముగ్గురు మృతితో నర్సింగాపూర్‌లో విషాదం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

తన సొంత భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోగా కోర్టులో కేసు వేయగా ప్రభుత్వం నష్టపరిహారం కింద కోర్టులో డబ్బులు జమ చేయగా న్యాయవాది డబ్బులు కోర్టు నుండి ఇప్పించడం లేదని సూసైడ్ నోట్ రాసి ఇద్దరు పిల్లలతో గడ్డం జలపతిరెడ్డి ఆత్మహత్య చేసుకున్న



సంఘటన జగిత్యాల జిల్లాలో చోటు చేసుకున్న విష యం తెలిసిందే.గ్రామస్తులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా నర్సింగా పూర్ గ్రామానికి చెందిన గడ్డ జలపతిరెడ్డి భార్య కవితలకు ముగ్గురు సంతానం పెద్ద కూతురు జాస్మిత,రెండవ కూతురు ప్రణీత, మూడో కూతురు మధుమిత ఉన్నారు.కాగా జలపతిరెడ్డికి గ్రామంలో 1.20 ఎ.గు భూమి ఉండగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు.కాగా 35 సంవత్సరాల క్రితం టిఆర్‌నగర్‌లో జలపతి రెడ్డితో పాటు కొందరు గ్రామస్తుల 45.00 ఎకరాల భూమి ఇండ్ల కోసం స్వాధీనం చేసుకుంది.1985 సంవత్సరంలో దీనికి గాను నష్టపరిహారం ఎక్కువగా ఇప్పించాలని ధరూర్‌కు చెందిన కొలుగురి దామోదర్ రావు న్యాయవాదిగా పెట్టుకున్నారు. కాగా 2014 సంవత్సరంలో ప్రభుత్వం ఎకరానికి రూ.16 వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఆదేశించగా సుమారు రూ.45 లక్షలు టిఆర్‌నగర్‌లో భూమి పోయిన రైతులకు అందజేయాలని కోర్టులో డబ్బులు జమ చేశారు.కాగా డబ్బులు కోర్టు నుండి ఇప్పించాలని గడ్డం తిరుపతిరెడ్డి న్యాయవాది ఇంటికి అనేకసార్లు పోయాడని ఎన్నిమార్లు పోయిన ఇప్పిస్తామంటూ మాట దాటవేశాడని డబ్బులు ఇప్పించకపోవడంతో జలపతి రెడ్డి ఇబ్బందులు పడాల్సి వచ్చిందని అన్నారు.అంతేకాకుండా జలపతిరెడ్డికి ఉన్న 1.20 ఎ.గు భూమి అప్పులు కట్టడానికి అమ్మివేశాడు.కొన్ని డబ్బులు ఇతర వ్యక్తులకు అప్పుగా ఇవ్వగా వారు ఇవ్వకపోవడంతో కుటుంబం ఇబ్బందులు పడుతూ మనోవేదనకు గురయ్యాడని పేర్కొన్నారు.గడ్డం తిరుపతిరెడ్డి వారం రోజుల క్రితమే సూసైడ్ నోట్ రాసి తన భార్య వాట్సప్‌కు పెట్టగా ఆమె మృతి చెందే వరకు అది చూడలేదు.జలపతిరెడ్డి శుక్రవారం జగిత్యాల శుభకార్యానికి పోతున్నానని సాయంత్రం 6.00 గంటలకు ఇంటి నుండి బయలుదేరారు.పెద్ద కూతురు జాస్మితను వెంట తీసుకెళ్తాం అని తెలుపగా నాకు హోంవర్క్ ఉన్నదని ఇంటి వద్ద ఉన్నది రెండో కూతురు ప్రణీత మూడో కూతురు మధుమితను తీసుకొని జగిత్యాలలో ఫంక్షన్‌కు వెళ్లి రాత్రి నర్సింగాపూర్ వచ్చేటప్పుడు ఊరు పక్కనే ఉన్న వ్యవసాయ బావి వద్దకు వెళ్లి ఇద్దరు కూతుళ్లను బావిలో తోసివేసి తను విష గుళికలు తిని ఆత్మహత్య చేసుకున్నారు.రాత్రి వరకు భర్త జలపతిరెడ్డి ఇంటికి రాకపోవడంతో భార్య కవిత ఫోన్ చేయగా రింగ్ అయింది కానీ ఫోన్ లిఫ్ట్ చేయలేదు.దీంతో రాత్రి అంతా చుట్టుప్రక్కల వెతికిన ఫలితం లేకపోవడంతో ఉదయం ఆ ప్రాంతానికి వెళ్లిన రైతులు మృతదేహం చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇద్దరు పిల్లల మృతదేహాలను బావి నుండి బయటకు తీసి జలపతిరెడ్డి దగ్గర ఉన్న సూసైడ్ నోటీను స్వాధీనం చేసుకున్నారు.సూసైడ్ నోట్లో నా మృతికి కారణం న్యాయవాది దామోదర్‌రావు అని రాసి ఉండటంతో దామోదర్‌రావుపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అంతేకాకుండా ముగ్గురు మృతిపై పూర్తి వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు తెలిపారు.

**35 సంవత్సరాల క్రితం సొంత భూమి ప్రభుత్వం స్వాధీనం న్యాయవాది దామోదర్‌రావుతో కోర్టులో కేసు వేసిన గ్రామస్తులు నష్టపరిహారం కింద ప్రభుత్వం రూ.45 లక్షలు కోర్టులో జమ డబ్బులు న్యాయవాది దామోదర్‌రావు కోర్టు నుండి ఇప్పించడం లేదని జలపతిరెడ్డి సూసైడ్ నోట్ న్యాయవాదిపై పోలీసులు కేసు నమోదు**



## పైసా లంచం తీసుకోలేదు, తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం

**- కేశోరాం కార్మిక నాయకుడు బయ్యపు మనోహర్ రెడ్డి**

**పాలకుర్తి, ప్రభాతవార్త.**



పైసా లంచం తీసుకోకుండా తమ రెండేళ్ల కాల పరిధిలో కార్మికుల డిమాండ్లన్నీ పరిష్కరించామని, తప్పుడు ఆరోపణలు చేస్తే సహించమని కేశోరాం కార్మిక నాయకుడు బయ్యపు మనోహర్ రెడ్డి తన ప్రత్యర్థి యూనియన్లను హెచ్చరించారు. ఆదివారం జరిగిన గుర్తింపు కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో బయ్యపు మనోహర్ రెడ్డి మాట్లాడారు. ఒకప్పుడు ఇన్‌స్టాల్‌మెంట్ పద్ధతిలో వేతనాలు పొందిన కార్మికుల దశను ఒక కొలిక్కి తీసుకు వచ్చామని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియాలోనే కాకుండా కొంత మంది కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని, అవేవి చెల్లవని బయ్యపు మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతీ కార్మికునికి న్యాయంగా రావాల్సిన అన్ని డిమాండ్లు తమ యూనియన్ సాధించి పెట్టిందని, ఎక్కడా కూడా ఎవ్వరికీ అన్యాయం జరుగకుండా తాము వ్యవహరించామని చెప్పారు. చివరి అంకంలో కొంత మంది ఇటీవల కూస్తున్న కూతలకు తాను సమాధానం ఇవ్వకపోవడానికి కారణం కార్మికుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనేనని మనోహర్ రెడ్డి అన్నారు. ఒక పరిణితి చెందిన నాయకులుగా మాట్లాడాల్సింది పోయి నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యుత్ యూనిట్లను పెంచడం జరిగిందని, త్వరలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఒప్పందం కుదిరిందని, లక్ష రూపాయలతో వర్కర్స్ క్లబ్‌లో సామాను ఖరీదు చేయడం జరుగుతుందని, స్థానిక యువకులకు అప్రెంటీస్ షిప్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించామని ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల సందర్భంగా కార్మికులు ఇంటర్ బదిలీలకు డబ్బులు అడిగిన నాయకులను ప్రశ్నించాలని, గ్రేడ్ల పేరు మీద వసూలు చేసిన నాయకులను, క్వార్టర్ల పేరు మీద వసూలు చేసిన వారిని ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించాలని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో కార్మికులు నీతిగా నిజాయితీగా ఆలోచన చేసి పని చేసే నాయకున్ని గెలిపించాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తమ యూనియన్ పక్షాన మైన్స్ కార్మికుడు దాడి మహేష్‌ను ప్రధాన కార్యదర్శి అభ్యర్థిగా నిలబెడుతున్నట్లు ఆయన కార్మికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. మెతక మనుషులమైన తాను, దాడి మహేష్ అవసరమైతే అన్నింటికి సిద్ధమని అన్నారు. ఈ సమావేశంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీజాగృతి క్యాలెండర్ ఆవిష్కరణ

**కోరుట్ల, ప్రభాతవార్త**



జాగృతి యూత్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను ఆదివారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్‌ను జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఫుడ్స్ కార్పోరేషన్ చైర్మెన్ రాజీవ్, సాగర్, జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన ఆచారిలతో కలిసి ఆవిష్కరించి, బీఆర్‌ఎస్ ప్రభుత్వం, జాగృతి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీజాగృతి జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మ గంగాధర్, జిల్లా నాయకులు పొట్టుపల్లి చిన్నయ్య, నాగరాజు, మారంపల్లి దీపక్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కార్టూన్ పోటీల్లో శంకర్‌కు ప్రత్యేక బహుమతి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

హాస్యానందం సౌజన్యంతో శ్రీగుడిబండి వెంకటరెడ్డి నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్టూన్ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానోత్సవం హైదరాబాద్‌లోని కెవి.రమణచారి క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ కార్టూన్ పోటీల్లో ఇరు రాష్ట్రాల నుండి వంద మంది కార్టూనిస్టులు పాల్గొనగా, కోరుట్ల చెందిన కార్టూనిస్ట్ ద్యావన్‌పల్లి శంకర్ గీసిన కార్టూన్‌కు ప్రత్యేక బహుమతి లభించింది. ప్రభుత్వ సలహాదారు కెవి.రమణచారి చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు.

### మూడు శతాబ్దాల చరిత్రను సంతరించుకున్న

## లింగమంతులస్వామి జాతర

**- ఆసియాలో రెండో అతిపెద్ద జాతర**

**- ఐదు రోజులపాటు జాతర నిర్వహణ**

**- ఆరు రాష్ట్రాల నుండి రానున్న భక్తులు**

**- ప్రారంభమైన జాతర**

**నడిగూడెం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త**




ఆసియాలో రెండవ అతిపెద్ద జాతర.. ఆరు రాష్ట్రాల నుండి లక్షలాదిగా భక్తులు తరలివస్తారు. ఇసుకేస్తే రాలనంతరద్దీ ఉంటుంది. మూడు శతాబ్దాల చరిత్ర కలిగిన జాతర. ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జాతరను నిర్వహి స్తారు. యాదవు లకు ఆరాధ్య దైవం, ఐదురోజులపాటు అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. లింగ మంతులస్వామి, పెద్ద గట్టు జాతర. యాదవుల ఇలవేల్పు లింగ మంతులస్వామి. సూర్యపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్‌పల్లిలో కొలువైన లింగమంతులస్వామి జాతర ఐదు రోజులు ఘనంగా జరుగుతుంది. పెద్దగట్టు జాతరగా గుర్తిపు పొందింది. రాష్ట్ర కూట వంశానికి చెందిన ధృవుడు అనే రాజు తన పేరున ఇక్కడ గ్రామాన్ని నిరి మ్రంచడంతో దురాజ్‌పల్లిగా పేరొందినట్లు చెపుతుంటారు. ఆదివారం ప్రారంభమైన ఈ జాతర గురువారంతో ముగియనుంది. భక్తులు మొక్కులు తీర్చు కుంటున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, బీహార్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి సుమారు 15నుండ 20 లక్షల వరకు భక్తులు వచ్చి లింగమంతులస్వామిని దర్శించుకొని కోరిన కోర్కెలు తీరాలని మొక్కుకుంటారు. వలింగా, వలింగా నామస్మరణతో పెద్ద గట్టు, గొల్లగట్టు జాతర మార్మోగుతుంది.

### జిల్లా స్థాయి

## వాలీబాల్ టోర్నమెంట్

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని కళాశాల మైదానంలో కాలేజ్ గ్రౌండ్ వాకర్ స్ అండ్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ సయీద్ ఉమ్మడి కరీంనగర్, నిజామాబాల్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు, ఎస్సై స సతీష్‌లు ఆదివారం ప్రారంభించారు. ఈ టోర్నమెర్‌లో ఉమ్మడి జిల్లా నుండి క్రీడాకారులకు పాల్గొనగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈస ందర్భంగా కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్‌లు మాట్లాడుతూ క్రీడలతో శారీరక ధారుద్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో పాటూ మంచి నడవడిక వస్తుందన్నారు. క్రీడల్లో ఉత్సాహం పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, నిర్వాహకులు గుంటుక విజయ్, ఎంఏ.రషీద్, బురుగు నాగరాజు, మజీద్, ఇందూరి రాజు, కొక్కుల మురళి, నీటి ప్రవీణ్, బండారి శ్రీనివాస్, నీలి శ్రీనివాస్, రబ్బానీ, నిఖిల్‌రావు, వెంకటేష్, రాజ్‌కిషణ్, చాంద్, విజయ్, నషీర్, శరత్, వెంకటేష్, పుప్పాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ అగ్నివీర్‌లో ఢిల్లీ డిఫెన్స్ అకాడమి విజయకేతనం







**- 218 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక**
**- చైర్మన్ కొత్త సతీష్‌రెడ్డి**

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ స్థాపించిన 5 సంవత్సరాల కాలంలోనే నిరుద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చి దిద్దడంలో కరీంనగర్ ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ అగ్రగామిగా నిలిచిందని చైర్మన్ కొత్త సతీష్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం రేకుర్తిలో ఢిల్లీ డిఫెన్స్ అకాడమిలో విజయోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జైపాల్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్మీ అగ్నివీర్‌లో ఉద్యోగాలు సాధించిన 218 మంది విద్యార్థులను అభినందించారు. దేశానికి సేవ చేసే అదృష్టం వచ్చినందుకు సంతోషపడాలని విద్యార్థులకు సూచించారు. అకాడమీ చైర్మన్ కొత్త సతీష్‌రెడ్డి మాట్లాడుతూ డిఫెన్స్ అకాడమీ స్థాపించిన అతి తక్కువ కాలంలోనే ఇప్పటి వరకు 1600 మంది విద్యార్థులకు పైగా ఉద్యోగాలు సాధించారని అన్నారు. జనవరి 28న వెలువడిన ఇండియన్ ఆర్మీ ఫలితాలలో వివిధ విభాగాలలో 218 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. అందులో అగ్నివీర్ జనరల్ డ్యూటీ విభాగంలో 168, టెక్నికల్ విభాగంలో 35, ట్రేడ్స్ మైన్ విభాగంలో 15 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు పేర్కొన్నారు. ఢిల్లీ డిఫెన్స్ అకాడమీలో విద్యార్థుల ప్రశ్నల సరళి ఐ గ్రాండ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఏదైనా ఉద్యోగాలు సాధించడంలో ఢిల్లీ డిఫెన్స్ ముందంజలో ఉటుందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళ సంఘాల ఉత్పత్తులకు మంచి అవకాశం నాబార్డు వారి సాధికార మేళా

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత**




మొదటి పేజీ తరువాయి...

జగిత్యాల పట్టణంలోని టౌన్ హాల్‌లో నాబార్డు వారి సాధికార మేళా-మహిళ అభ్యున్నతి వైపు ముందడుగు-2023 జిల్లా స్థాయి ఎస్‌హెచ్‌జి ఎగ్జిబిషన్‌లో మేళాలో వివిధ జిల్లాల నుండి మహిళ సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు ఖమ్మం, పెద్దపెల్లి, కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల నుండి స్వశక్తి సంఘాల సభ్యురాళ్ళ స్టాల్స్ వారు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ మహిళలు వారు నాణ్యమైన ఉత్పత్తులను తయారుచేస్తూ వినియోగదారులకు తక్కువ ధరలకే అందించడం జరుగుతుందని, అలాగే మహిళలు ఇంకా కొత్త రకాల ఉత్పత్తులను, ప్లాస్టిక్ రహిత ఉత్పత్తులను తయారు చేయాలని అన్నారు. వివిధ ఉత్పత్తి దారులను, నిర్వాహకులను అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నాబార్డు ఏజియం మనోహర్‌రెడ్డి, జిల్లా లీడు బ్యాంకు మేనేజర్ వెంకట్‌రెడ్డి, సెర్ప్ డిపియం మల్లేషం, మండల ఎపియం వి.గంగాధర్, సిబ్బంది, మహిళ సంఘాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

# కరెంట్ కష్టాలు

**- కర్షకులకు తప్పని తిప్పలు - పాత రోజులను వచ్చాయంటున్న రైతులు**
**- అప్రకటిత కరెంట్‌తో నిత్యం ఇక్కట్లు - రాత్రి వేలలో బావుల వద్ద పడిగాపులు**
**- బోరుమంటున్న బోరుబావులు - రాత్రి వేళలో కరెంట్ సరఫరాతో రైతుల ఇబ్బందులు**
**- 24 గంటల సరఫరా జాడేది**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా 24 గంటల కరెంట్ సరఫరాకు ప్రభుత్వం మంగళం పాడింది. అప్రకటితంగా కరెంట్ సరఫరా చేయడంతో నిత్యం రైతులు ఇక్కట్లు పడుతున్నారు. ఈ రబీ సీజన్‌లో పంటల సాగుకు బోరు బావులు, వ్యవసాయ బావులను నమ్ముకొని రైతులు పంటలు సాగు చేస్తే, సరైనా టైంకు కరెంట్ లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితికి చేరుకున్నారు. నిరంతరాయంగా 24 గంటలకు బదులుగా తొమిది గంటలు ఒక్కసారి, మరోసారి నాలుగు గంటలు మరోసారి, ఇలా రోజంతా కేవలం 14 గంటలకు మించి కరెంట్‌ను సరఫరా చేయడం లేదని రైతులు వాపోతున్నారు. దీంతో రాత్రంతా త్రీఫేజ్ కరెంట్ సరఫరాలో అంతరాయం తలెత్తడంతో పంట పొలాలకు సాగునీరందడం లేదు. కరెంట్





సక్రమంగా సరఫరా లేకపోవడంతో బోరుబావులు బోరుమంటున్నాయి. మెట్టప్రాంతమైనా కోనరావుపేట మండలంలో ఎక్కువగా వరి పంటలు సాగు చేస్తుంటున్నారు. రైతులు వరి పంట సాగును బోరు బావులు, బావుల పై ఆధారపడి సాగు చేస్తుంటారు. కానీ కొద్ది రోజులుగా అప్రకటిత కరెంట్ సరఫరాతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కోనరావుపేట, నిమ్మపల్లి, గిరిజన తండాలు, వట్టిమల్ల, బావుసాయిపేట, మామిడిపల్లి, నిజామాబాద్, ధర్మారం, కనగర్తి గ్రామాల్లో అధికంగా వరి పంట సాగు చేస్తుంటారు. వ్యవసాయానికి ఉచిత కరెంట్‌తో పాటు 24 గంటల పాటు నిరంతరం సరఫరా చేస్తామన్నా ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకుంటలేదు. కరెంట్ సరఫరా లేకపోడంతో ఈ సారి వంట పంట దిగుబడులు తగ్గుముఖం పట్టే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో యాసంగి వరి సాగు బోరు,బావుల ఆధారంగానే సాగవుతోంది. నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్ట్ ఉన్నప్పటికి కేవలం తొమ్మిది వందల ఎకరాలకు మాత్రమే కాల్వల ద్వారా సాగు నీరందిస్తుంది. మల్కపేట రిజర్వాయర్ పనులు పూర్తి అయినప్పటికి, కాల్వల పనులు అసంపూర్తిగా నిలువడంతో, పంట పొలాలకు సాగునీరందే పరిస్థితి కనిపించడం లేదు. గతంలో మాదిరిగా కరెంట్ సరఫరా రాత్రి వేళలో కేటాయించడంతో రైతులు మునుపటి రోజులు మళ్లీ రోజులు వచ్చాయని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కోతలు లేని కరెంట్ సరఫరా చేసి, రైతులను ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

## కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు విశ్రమించవద్దు

**- బిఆర్ఎస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలి**
**- రాబోయే ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేయడం లక్ష్యంగా పనిచేయాలి**
**- శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్స్ సక్సెస్ చేయాలి**
**- బిజెపి మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ జగన్ రెడ్డి**



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ కుటుంబ పాలనలో బందీ అయిందని, 9 ఏళ్ల పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ, మోసపూరిత హామీలు వాగ్దానాలతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న కేసీఆర్ ప్రభుత్వ తీరును, వైఫల్యాలను ఇంటింటికి వివరించాలని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు బిజెపి శ్రేణుల విశ్రమించవద్దని, కార్యదక్షతతో ముందు కొనసాగాలని బిజెపి మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం తిమ్మాపూర్ మండలం అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర్ చారి అధ్యక్షతన బిజెపి మండల కార్యవర్గ సమావేశం మన్నెంపల్లి గ్రామంలో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఎన్నికలకు సరిగ్గా ఏడాది సమయం ఉందని, రాబోయే ఎన్నికల్లో బిజెపి సత్తా చాటడానికి శకినత కేంద్రాల వారిగా త్వరలోకార్యక్రమాలు జరుగుతాయని, శక్తి కేంద్రాల యూనిట్‌గా కార్నర్ మీటింగ్ లు ఉంటాయని తెలిపారు. ఈ మీటింగ్‌లను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అనాలోచిత వ్యవహారాల వల్ల ప్రజలు, ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మోసపూరిత వాగ్దానాలతో తెలంగాణ ప్రజానీకాన్ని నమ్మించి మోసం చేసిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత మన బతుకులు మారలేదని అనానరు. రెక్కల కష్టమే మిగిలిందని, కేసీఆర్ కుటుంబమే బాగుపడిందే తప్ప ఇతర ప్రజానీకం బాగు పడింది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల రుణమాఫీ, ఉచిత ఎరువులు, లక్ష ఎకరాలకు సాగునీరు, కేజీ టు పీజీ, దళితులకు మూడు ఎకరాల భూమి, అసెంబ్లీ నియోజకవర్గానికి వంద పడకల ఆసుపత్రి, జిల్లాకు ఓ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మండలానికి 30 పడకల ఆసుపత్రి, 24 గంటల విద్యుత్, డబుల్ బెడ్ రూంలు, నిరుద్యోగ భృతి 3016 లాంటి అనేక హామీలను అమలు చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని అన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రభుత్వాన్ని గద్దె దించాలని పేర్కొన్నారు. బిజెపి అధికారమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు తమ్మిశెట్టి మల్లయ్య, బూట్ల శ్రీనివాస్, మావురపు సంపత్, సీనియర్ నాయకులు, బూత్ కమిటి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల్లో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానం

**- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి , ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాదరావు**

**ఎలిగేడు,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డక సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాదరావు,పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం రోజున ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో 22 లక్షల పిఎసిఎస్ నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదామును, దూళికట్ట గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన దుకాణాల సముదాయాన్ని 14 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ శ్రీలక్ష్మీ ప్రసన్న గ్రామైక్య సంఘ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనరసయ్య,సర్పంచులు దుగ్యాల శ్వేత సంతోష్‌రావు,గొల్లె కావేరి భూమేష్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మాద కొండల్‌రెడ్డి,ఐలయ్యయాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

